www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 12 మే 2024 8 పేజీలు
తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ







ప్రచారానికి తెర...


- ఊపందుకున్న ప్రలోభాలు
- రూ.2500 చొప్పున ఓటుకు నోటు
- కుల సంఘాలకు రూ. 4 నుంచి 6 లక్షలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలకు ప్రచార ఘట్టం ముగియడంతో ప్రలోభాల పర్వానికి అభ్యర్థులు తెరలేపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్నికల నోటిఫికేషన్ ముందు నుంచే అభ్యర్థులు ప్రచారం ప్రారంభించిన విషయం విదితమే. ఎన్నికల ప్రకటన ఊరూ... వాడా మైకులతో హోరెత్తాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల ముఖ్య నేతల పర్యటనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు ప్రచార కార్యక్రమాలకు తెరదించారు. 6 గంటల తర్వాత ఎటువంటి ప్రచారానికి, ర్యాలీలు నిర్వహించడానికి, మైకుల ద్వారా ప్రచారం చెయ్యడానికి వీల్లేదని ప్రకటించడంతో అభ్యర్థులు అప్రమత్తమయ్యారు. జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది, పోలింగ్ కేంద్రానికి 100 మీటర్లు, 200 మీటర్ల దూరం వరకు నిర్దేశించిన మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలి. ఓటరు స్లిప్స్ పంపిణీ చేసే విధానంలో ప్రచారానికి అవకాశం లేదు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘిస్తే బైండోవర్ కేసులు నమోదు చేస్తామంటూ ఇప్పటికే ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారి ప్రకటించారు. ఎన్నికల ఫలితాలకు సంబంధించి ముందస్తుగా రాజకీయ పార్టీల ఎగ్జిట్ పోల్స్ నిర్వహించరాదు. మార్చి 16 నుంచి జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుంది.

ఓటుకు నోటు ఎర

ప్రచార పర్వం ముగింపు దశకు చేరుకోవడంతో అభ్యర్థులు ప్రలోభాల పర్వానికి తెర లేపారు. ఓటుకు నోటు ఎర వేసి గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. జిల్లా కేంద్రమైన రాజమండ్రి సిటీ, రూరల్ నియోజక వర్గాల్లో నగదు పంపిణీ తార స్థాయికి చేరింది. వైసిపి, టిడిపి కూటమి పార్టీల అభ్య ర్థుల తరుపున కొందరు ప్రైవేటు వ్యక్తులు ఓటుకు రూ.2500 చొప్పున పంపిణీ చేశారు. రాజమండ్రిలో నికరంగా 50 వేల ఓట్లు కొనుగోలే లక్ష్యంగా ఇరు పార్టీలు పోటీ పడుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం అర్ధరాత్రి వరకూ కొనుగోలు ప్రక్రియ కొనసాగింది. ఓట్ల కొనుగోలు నిమిత్తం రెండు పార్టీలూ సుమారు రూ.50 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని చోట్ల ఓటరుకు రూ.వెయ్యి మాత్రమే ఇవ్వడంతో ఘర్షణలు పరిపాటిగా మారాయి. ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చిన కాలనీల్లో పంపిణీ నిలిచిపోయింది. పోస్టల్ ఓట్లకు రూ.3 వేలు ఇచ్చిన విషయం విదితమే. ఓట్లు కొనుగోలు చేసే క్రమంలో మధ్యవర్తుల చేతి వాటం అభ్యర్థులకు తలపోటులా మారింది.



కుల సంఘాలకు రూ.4 నుంచి రూ.6 లక్షలు

పోలింగ్ సమీపిస్తుండడంతో రాజకీయ పార్టీల అభ్యర్థులు సామాజిక వర్గాల ఓటర్లకు గేలం వేసే పనిలో పడ్డారు. ప్రధాన సామాజిక వర్గాలపై కన్నేశారు. ఈ వర్గాల ఆత్మీయ కలయికల పేరుతో సమావేశాలు ఏర్పాటు చేసి ఇప్పటికే ఒక అవగాహనకు వచ్చేశారు. కుల సంఘాలు పెద్దలకు అభ్యర్థులు భారీగానే నోట్లు ఎర వేసినట్లు సమాచారం. ఆయా సామాజికవర్గాల సంఖ్యాపరంగా రూ.4 నుంచి రూ.6 లక్షలు చేతులు మారినట్లు తెలుస్తోంది.

2లో..



పిఠాపురం సభలో మాట్లాడుతున్న సిఎం వైఎస్.జగన్

బాబుకు ఓటేస్తే మోసపోయినట్టే

పిఠాపురం సభలో సిఎం జగన్

ప్రజాశక్తి -కాకినాడ ప్రతినిధి, పిఠాపురం

పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే ప్రజలు మోసపోయినట్టేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారం ముగింపు చివరి రోజు శనివారం పిఠాపురంలో నిర్వహించిన సభలో సిఎం వైఎస్.జగన్ మాట్లాడారు. కాకినాడ ఎంపీ, వైసిపి అభ్యర్థి వంగా గీతను భారీ మెజారిటీతో గెలిపిస్తే మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే డిప్యూటీ సిఎంను చేస్తానని హామీ ఇచ్చారు మీకోసం, మీ ప్రాంత అభివృద్ధి కోసం ఆమె పనిచేసేలా చేస్తానన్నారు. జరగబోయే ఎన్నికలు రాబోయే ఐదేళ్లలో ఇంటింటికి అభివద్ధి సంక్షేమ పథకాలను కొనసాగించేలా జరుగుతున్నాయన్నారు. గతంలో ఎప్పుడూ జరగని విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత తమదే అన్నారు. రూ.2.70 లక్షల కోట్లను 130 సార్లు బటన్ నొక్కడం ద్వారా నేరుగా ప్రజల ఖాతాల్లోకి సొమ్ములు వేశామన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 2.31 లక్షల ఉద్యోగాలను కల్పించామన్నారు. గ్రామ సచివాలయాల్లో సేవలు అందిస్తున్న మీ బిడ్డలు మీ ఎదురుగానే ఉన్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ ఇన్ని ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన 99 శాతం హామీలను అమలు చేశామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను జగన్ వివరించారు. 2014లో చంద్రబాబు స్వయంగా సంతకం పెట్టి ఇచ్చిన మేనిఫెస్టోలో ఒక్క హామీని కూడా అమలు చేయలేదని గుర్తు చేశారు. రైతు రుణమాఫీ అంటూ మోసం చేశాడన్నారు. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు ఇస్తున్న హామీలను ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఇంటింటికీ వాలంటీర్ల ద్వారా పెన్షన్లు ఇచ్చే కార్యక్రమాన్ని చంద్రబాబు కోర్టుల ద్వారా ఆపించి వేయడం బాధేస్తుందన్నారు. ఢిల్లీలో ఎన్నికల కమిషన్‌ను మేనేజ్ చేసి కూటమి నేతలు కుట్రలు చేసి సంక్షేమ పథకాల సొమ్ములను అడ్డుకున్నారన్నారు. "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై విపరీతంగా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఇదే దత్తపుత్రుడు మంగళగిరి వెళ్లి భూములు

2లో..

కార్టూ'నిజం'



సర్వేలు, ఎగ్జిట్ పోల్స్ నిషిద్ధం

ప్రజాశక్తి-అమలాపురం

సాధారణ ఎన్నికల పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు ఎటువంటి ప్రచార కార్యక్రమాలూ, ప్రకటనలూ చేయరాదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హిమాన్షు శుక్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుందని ఈ సమయంలో ఎటువంటి సర్వేలు, ఎగ్జిట్ పోల్స్ ప్రచురించడం, ప్రచారం చేయడం చేయకూడదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమయంలో మద్యం దుకాణాలను తెరవరాదని సూచించారు. హింసకు రీ పోలింగ్‌కు తావు లేకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు వీలుగా ఎన్నికల సంఘం ఈ చర్యలు చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గం వెలుపల నుంచి ఎన్నికల ప్రచార నిమిత్తం తీసుకువచ్చిన నియోజకవర్గ ఓటర్లు కానీ రాజకీయ కార్యకర్తలు, పార్టీ కార్యకర్తలు అంతా ప్రచార సమయం ముగిసిన వెంటనే నియోజవర్గం నుంచి వెళ్లిపోవాలన్నారు. ఓటర్లు కాని వారు, ఇతర వ్యక్తులు స్థానిక లాడ్జీలు, కల్యాణ మండపాలు, కమ్యూనిటీ హాళ్లు మొదలైన వాటిలో తాత్కాలిక నివాసం ఉండకూడదని పేర్కొన్నారు.

ఓటుకు 12 రకాల గుర్తింపు కార్డులు

ప్రజాశక్తి-కాకినాడ

ఈ నెల 13న జరిగే ఓటింగ్ ప్రక్రియలో ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు)కు ప్రత్యామ్నాయంగా 12 రకాల ఇతర గుర్తింపు కార్డులను చూపించి ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ జిల్లాలో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు-2024కు సంబంధించి భారత ఎన్నికల సంఘం ద్వారా ఓటర్లకు జారీ చేసిన ఎపిక్ కార్డుతో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎపిక్ కార్డు లేని పక్షంలో ఓటర్ల జాబితాలో పేర్లు నమోదైన ఓటర్లు 12 రకాల ఇతర గుర్తింపు కార్డులతో కూడా ఏదో ఒక కార్డు తీసుకువచ్చి ఓటు హక్కు వినియోగించు కోవచ్చని ఆయన తెలిపారు.

12 రకాల ఇతర గుర్తింపు కార్డుల వివరాలు

ఆధార్ కార్డు, ఉపాధి జాబ్ కార్డు, బ్యాంకులు లేదా పోస్ట్ ఆఫీసులు జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్ పుస్తకం, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స, పాన్ కార్డు, ఎన్‌పిఆర్ కింద ఆర్‌జిఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, ఇండియన్ పాస్‌పోర్టు, ఫోటోతో ఉన్న పింఛన్ గుర్తింపు పత్రం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన దోగ్యం గుర్తింపు కార్డులు (ఐడెంటిటీ కార్డు), ఎంపీ, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలకు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన వికలాంగుల గుర్తింపు కార్డు అనుమతి ఇస్తారన్నారు. ఓటు వేసే పోలింగ్ కేంద్రంలో ఓటరు జాబితాలో తమ ఓటు కలిగి మరొక అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి జారీ చేసిన ఎపిక్ కార్డు ద్వారా కూడా ఓటు వేయడానికి అనుమతి ఇస్తారన్నారు. ఒకవేళ ఓటరు గుర్తింపు కార్డులో ఫోటో తప్పుగా ఉంటే మాత్రం ఇతర 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపించి ఓటు వేయొచ్చన్నారు. ఓటర్ల జాబితాలో నమోదైన ఓవర్సీస్ ఓటర్లు ఒరిజినల్ పాస్ పోర్టుని గుర్తింపుగా చూపించి మాత్రమే ఓటు వేయవచ్చన్నారు. ఇవికాక ఇతర గుర్తింపు కార్డులు అనుమతించబడవని తెలిపారు.

సార్వత్రిక ఎన్నికల నిర్వహణ విధులకు ఉద్యోగులు విధిగా హాజరవ్వాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ స్థాయిల్లో ఉద్యోగులను సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ రకాల విధులకు నిర్వహించుటకు డ్యూటీలు వేసినట్టు తెలిపారు. వారికి కేటాయించిన ప్రాంతంలో ఈ నెల 12న ఉదయం 7 గంటలకు విధిగా హాజరవ్వాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎవరైనా విధులకు గైర్హాజరైతే వారిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

పోలింగ్ కేంద్రాల ర్యాండమైజేషన్

ప్రజాశక్తి-కాకినాడ

ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాల మూడో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను శనివారం కలెక్టరేట్ ఎన్ఐసి సెంటర్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్, జిల్లా పరిశీలకుడు ఎస్.గణేశ్, రాజేశ్ జోగ్‌పాల్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా కాకినాడ పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మూడో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా ఈ నెల 13న జరిగే ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి మొత్తం 1,640 పోలింగ్ కేంద్రాలకు కేటాయించామన్నారు. పిఒ, ఎపిఒ, ఒపిఒ, మైక్రో అబ్జర్వర్లు ఇతర సిబ్బందికి 12న ఆయా నియోజకవర్గాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో పోలింగ్ సామాగ్రితో పాటు ఏ పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వర్తించాలో తెలియజేస్తామన్నారు. పోలింగ్ సిబ్బంది అంతా ఆదివారం నిర్ణయించిన సమయానికి ఆయా డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలన్నారు. ఎవరైనా ఎన్నికల విధులకు గైర్హాజరైతే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు తగు చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కాకినాడ జిల్లాలో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పోలింగ్ ప్రక్రియ జరిగేందుకు అన్ని ఏర్పాట్లూ చేశామని, జిల్లాలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ 13న తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఒ పి.త్రినాథ్, ఎన్ఐసి ఐటి డైరెక్టర్ సిహెచ్.సుబ్బారావు, ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాండమైజేషన్ నిర్వహిస్తున్న కలెక్టర్

హౌసింగ్ బోర్డులో మహిళా పోలింగ్ కేంద్రాలు

ప్రజాశక్తి-రాజానగరం

మండలంలో హౌసింగ్ బోర్డు కాలనీ 145 పోలింగ్ కేంద్రాన్ని మహిళా పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని 145 మహిళా మోడల్ పోలింగ్ కేంద్రం, 147 మోడల్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్న 145 కేంద్రాన్ని గుర్తించి కేటాయించామన్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఒకొక్క పోలింగు కేంద్రాన్ని మహిళా పోలింగు కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు అనుగుణంగా తాగునీరు, మెడికల్ క్యాంపు, తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. మోడల్ మహిళా పోలింగ్ కేంద్రాల్లో మహిళా సిబ్బంది మాత్రమే ఉంటారన్నారు. హౌసింగ్ బోర్డు కాలనీ 145 కేంద్రంలో మహిళా ఓటర్లు 739 మంది, పురుషులు 683 మంది ఉన్నారని, 147 పిఎస్‌లో పురుషులు 698 మంది, స్త్రీలు 723 మంది ఉన్నట్లు తెలిపారు. దీనిలో ఆర్‌డిఒ, రాజానగరం రిటర్నింగ్ అధికారి ఎ.చైత్రవర్షిణి, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ సమయంలో ఇబ్బందులు లేకుండా చర్యలు

ప్రజాశక్తి-తాళ్లపూడి

పోలింగ్ సమయంలో ఏ ఒక్క ఓటరూ ఇబ్బందులకు గురికాకుండా అన్ని రకాల వసతులతో పాటు చర్యలు తీసుకోవాలని ఐఎఎస్ అధికారి, నియోజకవర్గ పరిశీలకులు కమల కాంత్ సరోజ్ అన్నారు. శనివారం కమలకాంత్ మండలంలోని తాళ్లపూడి, వేగేశ్వరపురం, మలకపల్లి, పెద్దేవం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలతో పాటు సమస్య ఆత్మకు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. వేసవి ఎండ కారణంగా చల్లని తాగునీటితో పాటు టెంట్లు ఏర్పాటు చేయాలని వరసలో ఉన్న వారు ఇబ్బంది పడకుండా కుర్చీ ఏర్పాటు చేయడంతో పాటు వృద్ధులకు చక్రాల కుర్చీలు కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎన్నికల పరిశీలకుని వెంట సహాయ ఎన్నికల అధికారి శ్రీనివాస్, లైన్ అధికారి రమణమూర్తి, నోడల్ అధికారి జోడాల వెంకటేశ్వరరావు,సెక్టార్ అధికారి నెహ్రూ, బిఎల్ఒలు ఉన్నారు.



సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు

ఆర్ట్స్ కాలేజీలో బోర్డు ఆఫ్ స్టడీస్ మీటింగ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రభుత్వ కళాశాల (అటానమస్)లో కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు ఆదేశాల మేరకు గణిత శాస్త్ర విభాగంలో 2024-25 అకడమిక్ సంవత్సరానికి శనివారం బోర్డు అఫ్ స్టడీస్ మీటింగ్ నిర్వహించారు. చైర్మన్‌గా కళాశాల గణితశాస్త్ర విభాగాధిపతి గోకవరపు చంద్రశేఖర్, బోర్డు సభ్యులు డాక్టర్ పి.సుభాషిణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాషింగ్టన్ స్టేట్ అమెరికాలో సేల్స్ ఫోర్స్ కంపెనీలో ప్రొడక్ట్ సెక్యూరిటీ లీడ్‌గా పనిచేస్తున్న గొల్లపూడి రవి శంకర్ ఇండస్ట్రీ నామినీగా ఆన్‌లైన్ ద్వారా పాల్గొని ఇండస్ట్రీకి కావలసిన నైపుణ్యాలను సిలబస్ లో చేర్చడానికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్‌సిఐఎం ప్రభుత్వ కళాశాల, తణుకు కు చెందిన గణితశాస్త్ర అధ్యాపకులు ఆర్ఎస్ఎం.భూపాల్, ప్రభుత్వ కళాశాల రాజోలు చెందిన గణితశాస్త్ర అధ్యాపకులు విఎస్‌వి.కృష్ణమూర్తి సబ్జెక్టు నిపుణులుగా పాల్గొన్నారు. అలాగే ఎస్.సిఐఎం. ప్రభుత్వ కళాశాల, తణుకుకు చెందిన కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ జి. విజయ్ కుమార్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ప్రభుత్వ కళాశాల ఏలేశ్వరం మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. వెంకట రావు పూర్వ విద్యార్థుల ప్రతినిధిగా పాల్గొన్నారు.

This may be published in newspapers and TV from the day following the last date for withdrawal of candidate and up to two days before the date of poll

FORMAT-C1

(For Candidate to publish in newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment Dt.25-09-2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Others Vs Union of India and other)

Name and Address of Candidate: AITHABATHULA SUBHASHINI
W/O.KUMAR SINGH, D.No.5-4-58/12,
Surya Nagar,Amalapuram Municipality,
Dr.B.R.Ambedkar Konaseema District, A.P.533201

Name of the Political Party: INDIAN NATIONAL CONGRESS PARTY
(Independent candidate should write "Independent" here)
Name of the Election: GENERAL ELECTIONS-2024
Name of the Constituency: 44- AMALAPURAM ASSEMBLY CONSTITUENCY (S.C.)

I, AITHABATHULA SUBHASHINI, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents

(A) Pending criminal cases.

S.No.	Name of the Court	Case No. and Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of Offence(s)
1	A.J.F. C. Magistrate-Amalapuram	Cr.No.44/2023, Uppalaguptam P.S. Dr.B.R.A.Konaseema District.	U/S.341, 143 r/w 149 I.P.C. 1.Wrongful restraint(349 I.P.C) 2.Member of Unlawful Assembly (143 I.P.C) 3.Member of Unlawful assembly to commit an offence (149 I.P.C)

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

S.No	Name of Court & Date(s) of Order(s)	Description of Offence(s) & Punishment imposed	MAXIMUM PUNISHMENT IMPOSED
1	Not Applicable	Not Applicable	Not Applicable

In the case of election to council of states or election to legislative council by MPs, mention the election concerned in place of name of constituency.

Sd/ AITHABATHULA SUBHASHINI
44- AMALAPURAM ASSEMBLY CONSTITUENCY (S.C.)

ఆరుగురు వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి- ముమ్మిడివరం

వార్డు సచివాలయంలో వాలంటీర్ల గా విధులు నిర్వహిస్తున్న ఆరుగురు రాజీనామా చేయగా రాజీనామాలను ఆమోదించినట్లు నగర పంచాయతీ కమిషనర్ జి.వెంకటరామి రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పంచాయతీ పరిధిలోని గొల్లల విధి సచివాలయం నందు వాలంటీర్లు గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ అబ్దుల్ సిద్ధిఖీ బాషా, బొక్కా దుర్గా భవాని, దుంగా అపర్ణ, మడికి శ్రీనివాసరావు, బాలం లోకేశ్వరి మరియు బండారు వరలక్ష్మిలు వ్యక్తిగత కారణాలతో రాజీనామాలు సమర్పించారని తెలిపారు. వారి రాజీనామాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆమోదించినట్లు కమిషనర్ తెలిపారు.

ప్రచారానికి తెర..

(మొదటి పేజీ తరువాయి)

కుల సంఘాలకు అన్నివిధాలుగా అండగా ఉంటామని అభ్యర్థులు భరోసా ఇస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే అధినేతలతో చర్చించి పథకాల అమలుతో పాటు ప్రత్యేక ప్యాకేజీలంటూ ఎర వేసినట్లు సమాచారం. ఎన్నికల సంఘం అధికారులు, పోలీసుల నిఘా వర్గాల కంట పడకుండా మరీ పంపిణీ పాత్ర పోషించేందుకు కొందరు స్పెషల్‌గా పని చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా కులసంఘాలతో సంబంధం లేకుండా నియోజకవర్గానికి రూ.20 కోట్లు తగ్గకుండా పంపిణీకి ఏర్పాటు చేసినట్టు ఆనోట ఈనోటా ప్రచారం సాగుతోంది.

బాబుకు ఓటేస్తే మోసపోయినట్టే..

(మొదటి పేజీ తరువాయి)

కొన్నాడని, బాలకృష్ణ మొన్ననే విశాఖలో రుషికొండలో భూములు కొన్నాడు మీ ఇద్దరినీ అడుగుతున్నా, మీకు ఒరిజినల్ డీడ్స్ ఇచ్చారా? జిరాక్స్ ఇచ్చారా?. రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న 9 లక్షల మందికి ఒరిజినల్ డీడ్స్ ఇచ్చాం" అని సిఎం జగన్ వివరించారు.

పిఠాపురంలో పోటీ చేస్తున్న దత్తపుత్రుడికి 2014లో టిడిపి, బిజెపి, జనసేన ఇచ్చిన హామీలు గుర్తున్నాయా అని ప్రశ్నించారు. ఇప్పుడు కూడా సాధ్యం కానీ హామీలను ఇస్తున్న వైనాన్ని ప్రజలు గమనించాలన్నారు. మహిళలు పవన్‌ను నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. పవన్‌కు ఓటు వేస్తే ఇక్కడ ంటాడా అని ప్రశ్నించారు. జలుబు చేస్తే హైదరాబాదు వెళ్లిపోయాడని ఎద్దేవా చేశారు. ఇప్పటికే భీమవరం, గాజువాక అయిపోయాయని, ఇప్పుడు పిఠాపురం కూడా అంతే అన్నారు. ఇంటింటికి సంక్షేమ పథకాలు అందాలంటే మళ్ళీ వైసీపీ అధికారంలోకి రావాలని,

వంగా గీత భావోద్వేగం

సభలో వైసిపి అభ్యర్థి వంగా గీత తొలుత మాట్లాడుతూ ప్రత్యర్థులు తనను అవహేళన చేస్తున్నరని కన్నీళ్లు పెట్టుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. 'కొంగు చాచి అడుగుతున్నాను.. నాకు ఒక్క అవకాశం ఇవ్వండి. నా బిడ్డ సాక్షిగా పిఠాపురంను మరింత అభివద్ధి చేస్తానను. నా కట్టె కాలే వరకు పిఠాపురంలోనే ఉంటా. నేను పిఠాపురం వదిలి వెళ్లను.' అన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **KOTHAPALLI BHASKARA RAMAM**
S/o. Venkata Ramam, D.No. 1-6, Sivalayam Street, Kapavaram Village, Korukonda Mandal, E.G.Dist., A.P.

Name of the Political Party : **RASHTRIYA PRAJA CONGRESS (SECULAR)**
Name of the Election : **General Assembly Elections - 2024**
Name of Constituency : **49 – RAJANAGARAM CONSTITUENCY**

I **KOTHAPALLI BHASKARA RAMAM** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending Criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	SC, ST Special Court, Rajamahendravaram	Cr. No. 34/2015 of Korukonda P.S.	Under Investigation	U/s. 420 SC, ST 10 & 11 S.C.No. 186/2016 SC, ST Special Court

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
NOT APPLICABLE			

78 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు

ప్రజాశక్తి - రామచంద్రపురం

13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలో 78 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అధికారులు గుర్తించారు. రామచంద్రపురం పట్టణంలోని స్టీల్వెల్ పేట, సాకలిపేట బ్రాడీపేట, చప్పిడివారి సావరం నరసరావుపేట, ఓదురు, వెల్ల గ్రామంలో 3, వేలం పాలెం 2. జగన్నాయ కులపాలెం 3, కాపవరం భీమ క్రోస్ పాలెం, తోటపేటలో 4, వెంకటాయపాలెంలో 4, కుందూరు, చాకిరేవుమెరక, జగన్నాథగిరి, అంద్రంగి, ఐతపూడి, దుగ్గుదూరు, కోలంకలో 2, శివల, గుడిగళ్ళబాగ, కుడుపూరు కుందూరు, కె.గంగవరం, సుందరపల్లి, కోటిపల్లి 3, మసకపల్లి, శేరిలంక గ్రామాలలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు ఆర్డిఒ సుధాకర్ తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రామచంద్రపురం నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల 03 వేల 207 మంది వాటర్లో ఉండగా, వారిలో మహిళలు 1 లక్ష,2వేల 524 మంది, పురుషులు ఒక లక్ష 682 మంది, ఒక ట్రాన్స్ జెండర్ ఓటు ఉందన్నారు. పురుషులకంటే మహిళల ఓట్లు సుమారు 2000 అధికంగా ఉన్నట్లు ఆర్డిఒ వివరించారు.

పోలింగ్ శాతం మెరుగుదలకు అవకాశం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



గ్రామస్తులతో మాట్లాడుతున్న కె.స్కందన్

ఈసారి పోలింగ్ శాతం బాగా పెరుగుతుందని, ఓటర్లు తమ ఓటు హక్కుని వినియోగిం చుకోవాలని ఎవరూ ప్రత్యేకంగా చెప్పనవసరంలేదని ఎపి ఎలక్షన్ వాచ్, సిటిజన్స్ ఫర్ డెమో క్రసీ(సిఎఫ్డి) స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధి, 1982 బ్యాచ్కు చెందిన రిటైర్డ్ ఐఎఎస్ కె.స్కందన్ అన్నారు. రాజమహేంద్రవరం సిటీలోని వార్డులు, రాజమహేంద్రవరం రూరల్ నియోజక వర్గంలోని కాతేరు, కోలమూరు, కొంతమూరు, రాజానగరం నియోజక వర్గంలోని దివాన్ చెరువు, రాజానగరం, ఎస్టీ రాజాపురం, నరేంద్రపురం, నందరాడ, దోసకాయలపల్లి, మధురపూడి, గాడాల, అనపర్తి నియోజక వర్గంలోని వడిశలేరు, రంగంపేట తదితర ప్రాంతాల్లో ఆయన శనివారం పర్యటించారు. పలుచోట్ల ఓటర్లతో ముఖాముఖి చర్చించారు. ఓటర్లలో చైతన్యం ఎలా ఉందని, అందరూ ఓట్లు వేస్తారా వంటి ప్రశ్నలను వేసి జవాబులు రాబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గతంతో పోలిస్తే, జనంలో చైతన్యం పెరిగింది. ప్రతి ఒక్కరూ ఓటు వేస్తారు. రాష్ట్ర రాష్ట్రేతర ప్రాంతాల్లో ఉద్యోగాలు, ఉపాధి పొందుతున్న స్థానికులు ఓటు వేయడానికి ఇప్పటికే స్వస్థలాలకు చేరుకున్నారు. ఈసారి గతం కంటే ఎక్కువ పోలింగ్ జరుగుతుంది. ఓటు ఎవరికి వేస్తారో ఎవరూ బహిరంగంగా చెప్పకపోయినా ఎవరికి వేయాలో అనేది నిర్ణయం తీసుకున్నారు. డబ్బులు పంచినప్పటికీ ఇచ్చిన వారందరి దగ్గర తీసుకుని ఓటు మాత్రం ముందుగా నిర్ణయించుకున్న వాళ్ళకే వేస్తారు" అని పలుచోట్ల చెప్పుకొచ్చారు. తమ ప్రాంతాల్లో పెద్దగా గొడవలు, ఘర్షణలు జరగబోవని, చిన్న చిన్న సంఘటనలు చోటుచేసుకున్నా వెంటనే సర్దుమణిగిపోతాయని పలువురు తెలిపారు. పోలింగ్ భారీగానే జరిగే అవకాశం ఉందని, ఇది మంచి పరిణామమని స్కందన్ వ్యాఖ్యానించారు.



సత్యప్రభను సత్కరిస్తున్న అభిమానులు

సత్యప్రభకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రత్తిపాడు, ఏలేశ్వరం గ్రామాల్లో టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరుపుల సత్యప్రభకు ప్రచారానికి ఆఖరి రోజైన శనివారం ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆమె సుడిగాలి పర్యటన నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన భర్త వరుపుల రాజా ఆశయాలకు అనుగుణంగానే తాను నియోజకవర్గ సమస్యలు పరిష్కారంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరు టిడిపి, జనసేన పార్టీలకు ఓట్లు వేసి ఎంఎల్ఎ, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ప్రచారంలో సినీ నటుడు పృథ్వీరాజ్

ప్రజాశక్తి - రామచంద్రపురం



ద్రాక్షారామంలో సినీ నటుడు పృథ్వీరాజ్ ప్రచారం

టిడిపి ఎన్నికల ప్రచారం చివరి రోజున సినీ నటుడు పృథ్వీరాజ్ ప్రచారంలో పాల్గొన్నారు. టిడిపి రామచంద్రపురం నియోజకవర్గ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్కు ఓటు వేయాలని ఆయన ప్రచారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, తోట కృష్ణ, గుబ్బల యేసురాజు, నానాజీ, గరగ రాంబాబు, శివ నాగబాబు, బొమ్మిడి శ్రీను, పితాని శివ పాల్గొన్నారు.

ఆదిత్యలో 5 రోజుల సదస్సు ముగింపు

ప్రజాశక్తి - గండేపల్లి



ముగింపు సమావేశంలో ఆదిత్య నిర్వాహకులు

ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజ నీరింగ్లో పరిశోధన పత్రాలు ప్రచురిం చడంపై ఈ నెల 6న ప్రారంభమైన 5 రోజుల సదస్సు శనివారం ముగిసింది. ఈ సద స్సును మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఐదు రోజులపాటు నిర్వ హించారు. ఈ సదస్సులో పరిశోధనకు తీసుకోవాల్సిన విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్, డాక్టర్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులందరికీ పరిశోధన అవసరమని, అందరూ పరిశోధన పత్రాలను తయారు చేయడం నేర్చుకుని ఉంటారని చెప్పారు. నేర్చుకున్న విషయాలను సద్వినియోగం చేసుకుని పరిశోధనా పత్రాలను ప్రచురించాలని కోరారు. కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ మాట్లాడుతూ మంచి విశ్వవిద్యా లయాల నుండి మేటి పరిశోధకులతో, అధ్యాపకుల కోసం ఈ సదస్సును నిర్వహించామని చెప్పారు. కళాశాల డీన్ డాక్టర్ పుల్లెల రవికుమార్ మాట్లాడుతూ ఏదైనా ఒక విషయాన్ని తీసుకొని పరిశోధన చేసి, పరిశోధన పత్రాలు ప్రచు రిస్తూ ఉంటే ప్రచురించడం అలవాటు ఐయిపోతుందన్నారు. మెకానికల్ విభాగా ధిపతి డాక్టర్ వైకెఎస్.సుబ్బారావు రిసోర్స్ పర్సన్లు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదస్సులో 80 మంది అధ్యాపకులు పాల్గొన్నారని సమన్వయకర్త డాక్టర్ రాహుల్ భారతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులకు ప్రశంసా పత్రాలను ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, డీన్ అకడెమిక్స్ డాక్టర్ రవికుమార్, డీన్ ఎవాల్యూయేషన్ డాక్టర్ మనోజ్ కుమార్, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ వైకెఎస్ సుబ్బారావు అందజేశారు.

జనసేనలో పలువురు చేరిక

ప్రజాశక్తి - కరప



కండువా కప్పుతున్న పంతం నానాజీ

పవన్ కళ్యాణ్ ఆశయాలు, నిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి కార్యకర్త పని చేయాలని కూటమి అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం కాకినాడ రూరల్ సూర్యరావుపేట గ్రామానికి చెందిన జనసేనా నాయకుడు చిన్న అధ్వర్యంలో బిసి సామాజిక వర్గానికి చెందిన పలువురు జనసేన పార్టీలోకి చేరారు. వీరికి కూటమి అభ్యర్థి పంతం నానాజీ జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రచారానికి తెర..ప్రలోభాలకు ఎర

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

గత 40 రోజుల నుంచి గ్రామాలు ప్రచార హోరుతో దద్ధరిల్లి పోయాయి. ఏ గ్రామం చూసిన ఓటర్లను అభ్యర్థించేందుకు వైసిపి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలతోపాటు, సినీ గ్లామర్ తోడయ్యింది. శనివారం సాయంత్రంతో ప్రచారం ముగియడంతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు సన్నహాలు చేసుకుంటున్నారు. నియోజకవర్గంలో సుమారు 2.40 లక్షల ఓటర్లు ఉండగా వారిని ప్రచారంలో ఆకట్టుకునేందుకు శతవిధాల ప్రయత్నాలు చేశారు. ఇప్పటికే వైసిపి ఓటుకు రూ.3 వేలు, జనసేన రూ.1500 వందల చొప్పున ఓటర్లకు పంపిణీ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఇక సామాజిక వర్గం లెక్కల వారీగా చూసుకుంటూ పంపిణీని కొనసాగి స్తున్నారని పలువురు చెబుతున్నారు. ఎన్నికలకు ఆదివారం ఒక్కరోజు మాత్రమే ఉండడంతో సామాజిక వర్గం ప్రకారం మరింత సొమ్మును ఇరు పార్టీలు పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. స్వేచ్ఛగా వేసుకోవలసిన ఓటును కొనుగోలు చేసి గెలుపు కోసం ఎదురీదుతున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ఓటర్లకు ఎన్నడూ ఈ రీతిలో పంపిణీ జరగలేదని స్థానికులు చెబుతున్నారు. కానీ పిఠాపురంలో పవన్ కళ్యాణ్ పోటీ చేయడంతో ఓడించాలని ఉద్దేశ్యంతో వైసిపి భారీ స్థాయిలో నగదును పంపిణీ చేస్తుం దని జనసేన పార్టీ నాయకులు చెబుతు న్నారు. 2019 ఎన్నికల్లో ఏ ఫార్ములాతో పవన్ కళ్యాణ్ను ఓడించామో అదే ఫార్ములాతో మళ్లీ ఓడించాలని ఉద్దేశ్యంతో ఆ పార్టీ పావులు కదుపుతోంది. గత ఎన్నికల్లో భీమవరం, గాజువాక రెండు చోట్ల ఓడిపోవడంతో అది పునరావృతం కాకుడదనే లక్ష్యంతో పవన్ సినీ ఇండస్ట్రీని దించి ప్రచారం చేపట్టింది.



ప్రచారంలో పాల్గొన్న దుర్గేష్, శేషారావు

హోరా హోరీగా పార్టీల ప్రచారం

ప్రజాశక్తి -ఉండ్రాజవరం

సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల ప్రచారం చివరిరోజు శనివారం కూటమి(టిడిపి, బిజెపి, జనసేన), వైసిపిలు హోరాహోరీగా ప్రచారం హోరెత్తించాయి. కూటమి బలపరిచిన నిడదవోలు నియోజకవర్గ జనసేన పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి కందుల దుర్గేష్, నిడదవోలు మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు తన స్వగ్రామంలో వాడవాడలా కాలినడకన ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నిడదవోలు వైసిపి ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు తన ప్రచారాన్ని నిడదవోలుకే పరిమితం చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో డీజే లతో బైక్ ర్యాలీలు, ఊరేగింపులతో గ్రామ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇరు పార్టీలకు చెందిన అధినాయకుల వెంట నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పెదపట్నంలంకలో రాజేశ్వరీదేవి ఎన్నికల ప్రచారం

వైసిపి అభ్యర్థులను గెలిపించాలి

మామిడికుదురు : పి.గన్నవరం నియోజకవర్గ వైసిపి అభ్యర్థి విప్పర్తి వేణుగోపాల్, వైసిపి అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి రాపాక వరప్రసాద్రావులకు ఓటు వేసి గెలిపించాలంటూ మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరీదేవి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాశర్లపూడి, అప్పనపల్లి, పెదపట్నంలంక గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మండల శాఖ అధ్యక్షులు కొమ్మల రాము, తోరంసూర్యభాస్కర్రావు, అప్పనపల్లి సర్పంచ్ గెడ్డం మంగాలక్ష్మి, ఎంపిటిసి సభ్యుడు అంకాని వీరాంజనేయులు, పోతుకాశీ, పాముల దేవి ప్రకాష్, పిల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వాడపాలెంలో కూటమి బలపరిచిన అభ్యర్థుల ప్రచారం

కొత్తపేట : వాడపాలెం గ్రామంలో కూటమి బలపరిచిన కొత్తపేట నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు, కూటమి బలపరిచిన అమలాపురం టిడిపి పార్లమెంటు అభ్యర్థి హరీష్ శనివారం ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వాడపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ముగించారు. వారు మాట్లాడుతూ గ్రామానికి అభివృద్ధి చేయవలసిన చాలా ఉన్నదని అన్నారు. వాటిని త్వరలోనే చేసుకోవచ్చుని ధీమా వ్యక్తం చేశారు కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



పాల్గొన్న సత్యానందరావు, హరీష్

టిడిపిలో పలువురి చేరికలు

వాడపాలెం గ్రామం నుంచి పలువురు శనివారం టిడిపిలో చేరారు. టిడిపిలో చేరిన కుప్పాల నాగేశ్వరరావు, కుప్పాల మహేష్లకు కూటమి బలపరిచిన కొత్తపేట నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బండారు బులితాత, బండారు అబ్బులు, బండారు రాజేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముమ్మర ప్రచారం

ప్రజాశక్తి -కొవ్వూరు రూరల్ /కొవ్వూరు టౌన్

అచ్చాయమ్మ కాలనీలో కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరిగెల అరుణ కుమారి శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే అమలుచేసే మ్యానిఫెస్టోను వివరించారు. రైతులకు రుణమాఫీ రూ.2 లక్షలు, ప్రతి రౌతుకు గిట్టుబాటు ధర కల్పించడం, ఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా రోజు కూలి రూ. 400 చేస్తామని, ప్రతి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇస్తామని, ఎల్కెజి నుంచి పిజి వరకు ఉచితంగా చదువు చెప్పిస్తామని, కుటుంబం లో అర్హత ఉన్న ఇద్దరకు రూ.4 వేలు వద్ధాప్య పింఛన్ ఇస్తామని, వికలాంగుల పింఛను రూ.6 వేలు ఇస్తామని ఎన్నికలు ప్రచారం చేశారు. హ్యూమన్ రైట్ ఛైర్మన్ పాట్నాల శ్రీనివాస్, జిల్లా సెక్రెటరీ కొంబత్తుల రమణ మూర్తి, చాగల్లు ప్రెసిడెంట్ బోనిగే రాంబాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి ప్రభాకచౌదరి, కొవ్వూరు నుంచి సిఐటియు నాయకురాలు ఇందిరా ప్రియదర్శిని, పిసిసి డెలిగేట్ గెడ్డం సాయిబాబా, ఎస్సి సెల్ నాయకులు గుమ్మాపు జాన్, అందె వెంకట నాగభూషణం, బిసి సెల్ నాయకులు మీసాల సత్యనారాయణ, జిల్లా సెక్రటరీ కొయ్య వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అరుణకుమారి

కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని 12, 13 వార్డుల్లో కూటమి బలపరిచిన ముమ్మిడివరం నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు, కూటమి బలపరిచిన అమలాపురం పార్లమెంటు టిడిపి అభ్యర్థి హరీష్ మాథూర్లకు మద్దతుగా శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రతి ఇంటి తలుపు తట్టి అబివద్ధికి పట్టం కట్టాలంటే టిడిపి అభ్యర్థుల ఎన్నికల గుర్తు సైకిల్ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొమ్మేటి రమణ కుమార్, రాము రాజు, శ్రీను రాజు, మెండి రాజశేఖర్, భీమవరపు దుర్గాప్రసాద్, వెంట్రు సుధీర్, యల్లమల్లి వెంకటేశ్వరరావు, దొంగ గంగాధర్ రావు, కుడిపూడి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



12,13 వార్డుల్లో ప్రచారం చేస్తున్న నాయకులు

ఆగిన మైకులు.. మద్యం షాపుల మూత..

ముగిసిన ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల ప్రచారం శనివారంతో ముగిసింది. పోలింగ్కు సమయం సమీపిస్తున్నందున మండలంలో మద్యం షాపులు మూసివేశారు. మద్యపానం వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలగరాదనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా అమలయ్యే ఎన్నికల నియమావళి లో భాగంగా ఈ నెల 11వ తేదీ శనివారం సాయంత్రం ఐదు గంటల నుంచి ఈ నెల 13వ తేదీ సోమవారం సాయంత్రం ఆరు గంటల వరకు దుకాణాలు మూసి వేస్తారు. దీంతో మద్యం ప్రియులు ఒకటికి, రెండు అధిక మోతాదులో కొనుక్కొని తీసుకెళ్లారు. అయితే రాజకీయ పార్టీల ప్రచారానికి సమయం ముగియడంతో, మైకుల హోరు తగ్గి, మండలంలోని గ్రామాలు సైలెంట్ అయిపోయాయి. అయితే మద్యం బ్లాక్ వ్యాపారులు గ్రూపులుగా ఏర్పడి, ఒక్కొక్కరు ఒకటి కన్నా అధికంగా ఎక్కువ, ఎన్ని ఇస్తే అన్ని బాటిల్స్ చొప్పున క్వార్టర్ మద్యం బాటిల్స్ ను నిల్వ చేసుకున్నట్లు మద్యం ప్రియులు చెప్పు కుంటున్నారు. ఇప్పటికే రూ.150 అమ్మే క్వార్టర్ బాటిల్ రూ.వంద అధికంగా అమ్మకాలు జరిపారు. అసలే ఏ రోజు కూలి డబ్బులతో ఆరోజు మద్యం సేవించే శ్రామి కులు, వ్యవ సాయ కూలీలు, మందు బాబులు మూడు రోజుల కు సరిపడ ఒకేసారి కొనలేక అప్పులు చేస్తున్నారు. శాంతి భద్రతల దృష్ట్యా మద్యం దుకాణాలు బంద్ చేసిన ప్పటికీ, అధికారులు ఈ అమ్మకాలను నియంత్రించాల్సిన అవసరం ఉంది.



మద్యం దుకాణం వద్ద కొనుగోలుదారులు

మూగబోయిన మైకుల హోరు

ఉప్పలగుప్తం : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గత నెల రోజులుగా గ్రామాల్లో హోరెత్తించిన మైకులు శనివారం ఒక్కసారిగా మూగబోయాయి. గ్రామాల్లో ఎక్కడ చూసినా ఆయా పార్టీలకు చెందిన ప్రచార రథాలు పార్టీల నాయకులు తమ పార్టీల ప్రచారాలతో హోరెత్తించారు. ఉదయం నుంచి రాత్రి వరకు హోరెత్తించిన మైకుల్లో ప్రచారాలు సాయంత్రం 5 గంటల నుంచి ప్రచార పర్వానికి తెరపడడంతో ఒక్కసారిగా గ్రామాల్లో ప్రశాంతత నెలకొంది.

గ్రామాల్లో బిఎస్పి అభ్యర్థి చిత్రసేన్ ప్రచారం

ప్రజాశక్తి-పెరవలి

నిడదవోలు నియోజవర్గ బిఎస్పి ఎంఎల్ఎ అభ్యర్థి గుమ్మాపు చిత్రసేన్ శనివారం పెరవలి మండలంలోని కాకరపర్రు, తీపర్రు, కానూరు, కానూరు అగ్రహారం గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో దళిత ఉద్యోగులపై దాడి జరిగినప్పుడు ఖండించినది బహుజన సమాజ్ పార్టీ మాత్రమే అని అన్నారు. అలాగే ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్ నిధులు మళ్లించడాన్ని నిరసిస్తూ నియోజ కవర్గ వ్యాప్తంగా నిరసనను దీక్షలు చేసింది బహుజన సమాజ్ పార్టీయేనని అన్నారు. బహుజన సమస్యలపై నిరంతరం పోరాడు తున్న పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని ప్రజలందరూ ఏనుగు గుర్తు కు ఓటు వేయాలని వారు పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వెన్నాపు సుధాకర్, మునీంద్ర, చల్ల బత్తుల సత్యనారాయణ నల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళిని పాటించాలి

ప్రజాశక్తి-అమలాపురం

రాజకీయ పార్టీలు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పని సరిగా పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా కోనసీమ జిల్లా వాసులకు పిలుపు నిచ్చారు. శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లో పాత్రి కేయుల సమావేశం నిర్వహించి పోలింగ్ నిర్వహణ, సన్నద్ధత విధివి ధానాలపై వివరించారు. ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని ప్రజాస్వామ్య పరిరక్షణ పండుగలో తమ వంతు భాగస్వామ్యం వహించాలని అన్నారు. ఈ నెల 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి ప్రచారం ముగిసిందని అన్నారు. 149 మంది సెక్టార్ అధికారులను నియమించామని, వీరు పోలింగ్ సిబ్బంది సమస్యలపై వెంటనే స్పందించి తగు చర్యలు చేపడతారన్నారు. పోలింగ్ కేంద్రంలో వీల్ చైర్ తో పాటు గా కనీస వసతులు కల్పించామన్నారు. ఓటరు సంఖ్య ఎక్కువగాను చోట్ల టెంట్లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా 600 పోలింగ్ కేంద్రాలలో వెయ్యి మంది ఓటర్ల పైబడి ఉన్నారని అన్నారు. జిల్లావ్యా ప్తంగా ఈ నెల 13వ తేదీ ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. జిల్లాలో 15,31,410 ఓటర్లు ఉన్నారని, వీరిలో సర్వీస్ ఓటర్లు 819 మంది కాగా, 85 సంవత్సరాలు వయస్సు పైబడిన వద్ధులు 8,344 మంది ఉన్నారన్నారు. వికలాంగ ఓటర్లు 26,309 మంది ఉన్నారని తెలిపారు. ఓటర్ విద్య, ఎన్నికలలో భాగస్వామ్యం స్వీప్ కార్యక్రమ అవగాహన సమావేశాలు 2,707 నిర్వహించామని, మానవహారం కార్యక్రమాలు 2,037, ప్రతిజ్ఞ అవగాహన ర్యాలీలు 2,745, నిర్వహించి ఓటర్లలో ఓటు హక్కు వినియోగంపై పూర్తిస్థాయి అవగా హనను కల్పించామన్నారు రంగోలి పోటీలు 84 నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 1644 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, వీటిలో 563 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించి భద్రతాపరమైన చర్యలను పటిష్టంచేశామన్నారు. వెబ్ కాస్టింగ్ చిత్రీకరణ 1200 పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ సిబ్బంది తరలింపుకు 497 బస్సు లు, 40 మినీబస్సులు, 310 టాటా మ్యాజిక్కులు, 233 ఇతర వాహ నాలను వెరసి 757 వాహనాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా 149 రూట్లుగా విభజించామన్నారు. జిల్లావ్యాప్తంగా సహాయ వ్యయ పరిశీలకుల బృందాలు 8, అకౌంటిం గ్ టీములు 8, ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు 64, స్టాటిస్టికల్ సర్వే లెన్స్ బందాలు 64, విఎస్టి బందాలు 14, వీడియో బందాలు ఏడు పనిచేస్తు న్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎఫ్ఎస్టి, ఎస్ఎస్ టి సంబంధించి 58 కేసులు నమోదు కాగా వీటిలో 8 సీజుడు కేసులు కాగా, 47 కేసుల వరకు విడుదలైన కేసులు ఉండగా, మూడు కేసులు పెండింగ్లో ఉన్నాయన్నారు. కాట్రేని కోన మండలం చెయ్యేరు గ్రామ పరిధి లోని శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజీలో రిసెప్షన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాళ్ళు ఏర్పా టు చేసినట్లు తెలిపారు. 24/7 కంట్రోల్ రూమ్ జిల్లా కేంద్రంలో పనిచే స్తుందన్నారు పోలింగ్ కేంద్ర నికి 200 మీటర్లు పైబడి తరువాత పార్టీల అభ్యర్థులు కుర్చీలు బల్లలు వేసుకొని పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించుకోవచ్చునని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 15,600 మంది పోలింగ్ విధులు నిర్వహిస్తున్నారని తెలి పారు.

జిల్లా ఎస్పి ఎస్.శ్రీధర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా 13 కంపెనీల కేంద్ర బలగాలు జిల్లాకు రానున్నాయని అన్నారు. గతంలో కంటే నాలు గు రెట్లు భద్రతా బలగాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో మోహరించామన్నారు. నాలుగు అంచెల భద్రతను కల్పించామన్నారు. అసాంఘిక శక్తులు శాంతిభద్రతలకు ఏమాత్రం విఘాతం కలిగించిన వెంటనే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. 11వ తేదీ నుంచి 144 సెక్షన్ పోలింగ్ ముగిసే వరకు అమల్లో ఉంటుందన్నారు. ఎక్కడ వ్యక్తులు గుమిగూడరాదని సూచించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న తుపాకులను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమాల ద్వారా రూ.8 కోట్ల 72 లక్షల విలువైన సొమ్ములను జప్తు చేశామన్నారు. 200 కిలోల గంజాయిని స్వాధీన పరుచు కున్నామని తెలిపారు. సామాజిక మాధ్య మాల్లో పోస్టులు పెట్టి వైష్యమ్యాలు సష్టించ రాదని ఆయన స్పష్టం చేశారు.

మద్యం షాపుల వద్ద కిటకిట

ప్రజాశక్తి - సామర్లకోట, యు.కొత్తపల్లి

మండే ఎండలను సైతం లెక్కచేయకుండా బ్రాందీ షాపుల ముందు మందుబాబులు బారులు తీరి మద్యం సీసాలు ఎగబడి కొంటున్నారు. ఈ 13వ తేదీ సోమవారం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారం సాయంత్రం నుంచి సోమవారం సాయంత్రం వరకు ప్రభుత్వ మద్యం దుకాణాలు మూడు రోజులపాటు మూసివేయనున్నారు. ఈ మేరకు ఎన్నికల కమిషన్ ఆదేశాలను రాష్ట్ర అధికారులు అమలు చేస్తున్నారు. దీంతో శనివారం ఉదయం నుంచి మద్యం షాపులు వద్ద, బారులు, వైన్ స్టోర్ల వద్ద మద్యాన్ని కొనుగోలు చేసేందుకు మందుబాబులు పెద్ద ఎత్తున క్యూ కట్టారు. ఇప్పటికే ఎన్నికల కోడ్ వెలువడిన నాటి నుంచి ప్రభుత్వ మద్యం షాపుల్లో లిమిట్ ప్రకారం మద్యాన్ని అమ్ముతున్న విషయం విదితమే. ఓటర్లకు భారీగా అధికార పార్టీ, కూటమి పార్టీల అభ్యర్థులు నగదు పంపిణీలు జరగడం కూడా మందుబాబులకు మంచి అవకాశం లభించినట్లు తెలుస్తోంది. అలాగే యు.కొత్తపల్లి మండలంలోని మూడు రోజులపాటు మద్యం అమ్మకాలు ఆగిపోనుండడంతో మందుబాబులు కిక్కు కోసం సీసాలు ఎక్కువగా కొనుగోలు చేసుకుంటున్నారు. రేషన్ దుకాణాల్లో, సినిమా థియేటర్లో, రైల్వే టికెట్ల కోసం క్యూ లైన్లో చూసాం కానీ ఎన్నికల ప్రచారం శనివారంతో ముగియడం వైన్ షాపులను సాయంత్రంతో మూసేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఉండడంతో మద్యంప్రియులు వైన్ షాపుల ముందు బారులు తీరారు. పాలు, రేషన్ దుకాణాల్లో క్యూ లైన్లో ఉండమంటే విసికెత్తిపోయే కొంతమంది వైన్ షాపులు మూసేస్తారని ముందస్తుగా మద్యంను కొనుగోలు చేసేందుకు బారులు తీరారు. పిఠాపురంలో జనసేన పార్టీకి మద్దతుగా మెగాస్టార్ చిరంజీవి తనయుడు రామ్ చరణ్ వచ్చి రోడ్ షో చేయడం, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభ శనివారం ఒకే రోజు నిర్వహించడంతో మందుబాబులు బారులు తీరారు. ఇటువలె ఎక్సైజ్ శాఖ ఎన్నికల్లో అందించవలసిన మద్యాన్ని దాడులు నిర్వహించి సీజ్ చేయడంతో ఓటర్లకు రెండు ప్రధాన పార్టీలు మందు పంపిణీ చేసేందుకు అధికారులు నివారించారు. దీంతో మద్యం ప్రియులు చేసేదేమీ లేక వైన్ షాపుల ముందు గంటల తరబడి లైన్లో నిలబడి మరి మధ్యాహ్నం కొనుగోలు చేశారు.



ప్రభుత్వ మద్యం షాప్ వద్ద క్యూ కట్టిన మందు బాబులు


యు.కొత్తపల్లిలో మద్యం షాపు వద్ద క్యూలో ఉన్న మద్యం ప్రియులు


ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ టిల్లపూడి

సర్పంచ్ విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు, సుంకరపాలెం సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు పంచాయతీలో శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి కూటమి అభ్యర్థులైన దాట్ల సుబ్బరాజు, గంటి హరీష్ మాధుర్‌లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సుంకరపాలెంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా వైసిపికి ఎంతో సేవ చేసామని, పార్టీ పెద్దలు ఎటువంటి విలువలు ఇవ్వకుండా తనను మానసికంగా ఇబ్బంది పెట్టారని అన్నారు. పార్టీకి రాజీనామా చేసి 11 నెలలైనా ఎవరు స్పందించలేదన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌కుమార్‌కు మేము గుర్తు కొచ్చామన్నారు. ఇటీవల టిడిపిలో చేరినప్పటి నుంచి టిడిపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

వేట్లపాలెంలో దొరబాబు ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని వేట్లపాలెం గ్రామంలో వైసిపి పెద్దాపురం నియోజక వర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు కుటుంబ సమేతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం సామర్లకోట ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ 40 ఏళ్ల అనంతరం స్థానికుడికి ఎంఎల్ఎగా పోటీ చేసే అవకాశం తనకు దక్కిందని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అవినీతి రహిత పాలన అందించేందుకు తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే తిరిగి ముఖ్యమంత్రిగా జగన్‌కు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దొరబాబు సతీమణి చంద్రకళ, కుమార్తె సార్విక, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దొరబాబు సతీమణి చంద్రకళ

సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించండి: సునీల్

ప్రజాశక్తి - కోటనందూరు

ప్రజలకు సంక్షేమం అందించే జగన్ ప్రభుత్వాన్ని మళ్ళీ గెలిపించాలని వైసిపి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ కోరారు. శనివారం ఆయన కోటనందూరులో మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు శంకర్ మాలిక్, సునీల్ కలసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధి దిశగా ఐదేళ్ల పాలన సాగిందని అన్నారు. ఒక అవకాశం ఇస్తే యువతకు ఉపాధి కల్పిస్తామని, పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి పరుస్తానని అన్నారు. శంకర్ మాలిక్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గెలిపిస్తే సంక్షేమ ఫలాలను నిలిపేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లగుడు శ్రీనివాస్, తుని మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ వెలగా వెంకటకృష్ణ, నాయకులు గరిసింగు దొరబాబు, మల్లంపల్లి ప్రకాష్, లాలం బాబ్జి, కొరుప్రోలు కృష్ణ, దార్ల సూర్యచంద్ర, గరిసింగు శ్రీనివాస్, కురుందాస్ రాము పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న సునీల్, శంకర్ మాలిక్


ప్రచారం నిర్వహిస్తున్న సత్యనారాయణ

ప్రచారంలో కాంగ్రెస్ దూకుడు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి నీరుకొండ సత్యనారాయణ ఎన్నికల ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. శనివారం ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల్లో ఎన్నికల ప్రచారం ఇప్పటికే ప్రతీ గ్రామంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉన్న పథకాలను వివరిస్తూ కాకినాడ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పల్లంరాజుకు, ప్రత్తిపాడు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకి హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని నీరుకొండ సత్యనారాయణ కోరారు. పాండవుల పాలెం, పొదురుపాక, బవురువాక మొదలగు గిరిజన గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించగా తమ అభిమాన నేతకు గ్రామంలో అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక హోదా, యువతకు ఉపాధి, రైతులకు రుణమాఫీలతోపాటు ఎన్నో పథకాలను అమలు చేసిన ఘనత ఒక కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ ఛైర్మన్ మోయ్యేటి సూర్యప్రకాశరావు, కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పన కోటేశ్వరరావు, ప్రత్తిపాడు మండల అధ్యక్షులు మోయ్యేటి నారాయణ, కాంగ్రెస్ అధ్యక్షులు కరణం శ్రీనివాస్, తాతపూడి జార్జిరాజు, ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

'ఎన్నికలను సజావుగా నిర్వహించాలి'

ప్రజాశక్తి - జగ్గంపేట

సోమవారం జరగబోయే ఎన్నికలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల కమిషన్ పరిశీలకులు రాజేష్ గోపాల్ ఎన్నికల అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సెక్టార్ అధికారులు, పోలీసు సిబ్బందితో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల వద్ద, గ్రామాల్లోనూ ఎటువంటి ఘర్షణలు, వివాదాలు లేకుండా ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే ఎవరి సెక్టార్ పరిధిలో వారు ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ రిటర్నింగ్ అధికారి ఎం.శ్రీనివాసరావు, ట్రైనీ ఎస్‌పి నవజ్యోతిమిశ్రా, జగ్గంపేట సిఐ లక్ష్మణరావు, సెక్టార్ అధికారులు, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పరిశీలకులు రాజేష్‌గోపాల్

సామర్లకోట మండల ఓటర్లదే పైచేయి

ప్రజాశక్తి - సామర్లకోట

రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పెద్దాపురం నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలు రెండు మండలాలు కలిపి ఉన్నాయి. నియోజవర్గం మొత్తం మీద అధిక సంఖ్యలో సామర్లకోట మండల పరిధిలో ఓటర్లు సంఖ్య 70,161 మంది ఉన్నారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పెద్దాపురం నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల15 వేల 95 మంది ఓటర్లు నమోదు కాగా, వారిలో పురుషులు 1 లక్ష 5 వేల 788 మంది, స్త్రీలు 1 లక్ష 9 వేల 294 మంది, ట్రాన్స్ జెండర్లు 13 మంది వెరసి 2,15,095 మంది ఓటర్లు ఉన్నారు. కాగా పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలో 41,277 మంది, పెద్దాపురం మండల పరిధి 60,051, సామర్లకోట మునిసిపాలిటీ పరిధిలో 43,606, సామర్లకోట మండలం పరిధిలో 70,161ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గానికి సంబంధించి 201 పోలింగ్ కేంద్రాలు రెవెన్యూ అధికారులు సిద్ధం చేశారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో పిఒ, ఎపిఒలతో పాటు, నలుగురు పోలింగ్ సిబ్బంది నియమించారు. నియోజకవర్గ పరిధిలో 1206 మంది సిబ్బంది తమ విధులు నిర్వహించనున్నారు. మొత్తం మీద పెద్దాపురం సామర్లకోట మండల పరిధిలో ఓటర్ల సంఖ్య అధికంగా ఉంది. అయితే ఈ నెల 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మండల పరిధిలో ఓటింగ్ శాతం ఎంత మేరకు నమోదు అవుతుందో వేచి చూడాల్సిందే.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎన్నికలకు సంబంధించి పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రిటర్నింగ్ అధికారి జె.సీతారామారావు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 2,15,095 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వీరిలో పురుషులు 1,05, 788 మంది, స్త్రీలు 1,09,294 మంది, ట్రాన్స్ జెండర్లు 13 మంది ఉన్నారన్నారు. నియోజక వర్గ పరిధిలో 201 పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశామన్నారు. 1206 మంది సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహిస్తారన్నారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో పిఒ, ఎపిఒలతోపాటు, నలుగురు సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు. 13న జరిగే ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.



టిడిపి శ్రేణుల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - గండేపల్లి

సార్వత్రిక ఎన్నికలకు ప్రచారం శనివారంతో ముగియడంతో మండలంలోని గండేపల్లి గ్రామంలో టిడిపి శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. శనివారం గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు పోతుల మోహనరావు చైతన్య రథంపై ప్రతి వీధి తిరుగుతూ మురారిలో గ్రామ ఉప సర్పంచ్ జాస్తి వసంత్ ప్రతి ఇంటికి తిరుగుతూ జ్యోతుల నెహ్రూను గెలిపించాలని కోరారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపైనా, గాజు గ్లాస్ గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూకు ఇవి చివరి ఎన్నికలని, మీ గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవడానికి ఆయన నాలుగు ప్రధాన అంశాలు ప్రామాణికంగా తీసుకున్నారని వివరించారు. సాగు, తాగునీరు, విద్యా, వైద్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి ప్రతి ఒక్కరు గుండెల్లో చిరస్థాయిగా నిల్చుకోవడానికి ఆయన పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షుడు వెలమాటి కాశి, టిడిపి నాయకులు, కార్యకర్తలు జనసైనికులు పాల్గొన్నారు.


మురారి ల ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

ఓటు హక్కు వేసేందుకు ఏర్పాట్లు పూర్తి

- ఓటర్లకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు
- పోలింగు కేంద్రాల వద్ద సిసి కెమెరాలతో పర్యవేక్షణ
- జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత వెల్లడి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో మే 13 సోమవారం ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం శనివారం సాయంత్రం నుంచి ఎన్నికల ప్రచార సరళిపై నిషేధం అమలులోకి వచ్చిందని, అభ్యర్థులు కానీ, ప్రజలు కానీ ఎటువంటి ప్రచారాలు చేయవద్దని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత విజ్ఞప్తి చేశారు. శనివారం సాయంత్రం జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత ఓ ప్రకటనను విడుదల చేశారు. మే 11 సాయంత్రం 6 గంటల తరువాత ఎటువంటి ప్రచారానికి, ర్యాలీలు నిర్వహించడానికి, మైక్‌ల ద్వారా ప్రచారం చేయడానికి, వివిధ సామాజిక మాధ్యమాల్లో, టీవీల్లో, సినిమా థియేటర్‌లలో ఎన్నికల ప్రచారాలకు అనుమతులు లేవని తెలిపారు. మార్చి 16 వ తేదీన ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిన నాటి నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి రావడం జరిగిందన్నారు. నామినేషన్ ప్రక్రియ ప్రారంభం అయిన నాటి నుంచి ఎన్నికల ప్రచార ఖర్చులను ఆయా అభ్యర్థుల ఖర్చులు కింద చూపడం జరిగిందన్నారు. మే 13 సోమవారం పోల్ డే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో రావడం జరిగిందన్నారు. పోలింగు కేంద్రానికి 100 మీటర్లు, 200 మీటర్ల దూరం వరకు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని కోరారు. ఓటర్ల కు స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 16,23,149 (పురుషులు: 7,92,317, స్త్రీలు: 8,30,735) ట్రాన్‌జెండర్స్ 97మంది ఉన్నారన్నారు. జిల్లాలో 164 ప్రాంతాల్లో 375 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను గుర్తించామని, అక్కడ పూర్తి స్థాయిలో వెబ్ క్యాస్టింగ్ వీడియో రికార్డింగ్ పూర్తి స్థాయిలో చేస్తున్నట్లు తెలిపారు. నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా, ఇంటర్నెట్ ఉండేలా పూర్తి చర్యలు తీసుకున్నామని, జిల్లాలో 30 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు.

పోలింగ్ స్టేషన్లో కనీస మౌలిక వసతులకు ప్రాధాన్యం

వేసవి దృష్ట్యా పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద షామియానాలు, తాగు నీరు, ఫ్యాన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రధానంగా విద్యుత్తు సౌకర్యం, దివ్యాంగులు, వృద్ధులు సులువుగా కేంద్రంలోకి వెళ్లేందుకు ర్యాంపులు ఏర్పాటు చేసి, 1577 వీల్ చైర్లు అందుబాటులో ఉంచామన్నారు.

మద్యం అమ్మకాలపై పూర్తి నిషేధం

ఎన్నికల నేపథ్యంలో మద్యం అమ్మకాలపై పూర్తి స్థాయిలో నిషేధం అమలులోకి తీసుకుని రావడం జరిగిందనీ, రానున్న 48 గంటలు డ్రై డే అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించిన సందర్భంలో ఎటువంటి నోటీసులు ఇవ్వటం జరగదని, బైండోవర్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాకి కొత్తగా బయట నుంచి వచ్చిన వ్యక్తులు జిల్లాను వదిలి వారి స్వస్థలాలకు వెళ్ళిపోవాలని, లాడ్జిలు, కళ్యాణ మండపాలు, ఇతర ప్రాంతాలపై తనిఖీలు ముమ్మరం చేసి, అటువంటి వారిని గుర్తించి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

నిరంతర పర్యవేక్షణలో కంట్రోల్ రూమ్ సేవలు

ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు తలెత్తితే సంయమనం పాటించాలన్నారు. పోలింగ్ రోజున, పోలింగ్ ముందు రోజు కూడా జిల్లా ప్రధాన కేంద్రంలో అందుబాటులో ఉంటామని, ఏమైనా సమస్య తలెత్తితే 1890 425 2540 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చునని తెలిపారు. ఓటర్లకు సంబంధించిన సమాచారం కోసం 1950ను సంప్రదించవచ్చునని, ఎవరైనా మద్యం, నగదు ఇతర బహుమతులతో ప్రలోభాలకు గురిచేస్తే సి -విజిల్ యాప్‌కు నేరుగా వీడియోలు, ఫోటోలు పంపించవచ్చునన్నారు.

ఉదయం ఏడు గంటలకు పోలింగ్

ఉదయం 5.30 గం.లకు మాక్ పోలింగ్ ప్రారంభించి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉదయం 7.00 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని సిబ్బందికి నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు.

సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా ఎస్‌పి పి.జగదీష్ తెలిపారు. శనివారం ఆయన ఓ ప్రకటనను విడుదల చేశారు. జిల్లాలోని పోలీసులతోపాటు, ఇతర జిల్లాల నుంచి వచ్చిన 1700 మంది పోలీసు అధికారులు, సిబ్బంది మరియు 10 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలతో పక్కా ప్రణాళికతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా వారికి సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, ఎవరు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని అన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అని ఏర్పాట్లు చేశామని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశామని, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి వారి కదలికలను పర్యవేక్షస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 1098 రౌడీ షీటర్లను, 173 మంది ఓల్డ్ ఎలక్షన్ అఫెండర్స్‌ను బైండోవర్ చేశామని, మరియు 178 లైసెన్స్‌డ్ వెపన్స్ స్వాధీన పరుచుకున్నామని తెలిపారు.



చలివేంద్రంలో మజ్జిగను సరఫరా చేస్తున్న నిర్వాహకులు

శృంగార వల్లభ స్వామికి రూ.3.34 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలో తిరుపతి గ్రామంలోని శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు రూ.3,34,408 ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాస్ తెలిపారు. వివిధ దర్శనం టికెట్ల ద్వారా రూ.2,55,790, అన్నదాన విరాళాల ద్వారా రూ 66,868, కేశఖండన ద్వారా 8,600, తులాభారం ద్వారా రూ.350, కానుకల ద్వారా రూ.2,800 ఆదాయం సమకూరిందన్నారు. యాత్రికులకు ఉదయం పులిహోర ప్రసాదం, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించామన్నారు. వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకుని యాత్రికులకు మజ్జిగ సరఫరా చేసామన్నారు. ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


పందిరిరాటను వేస్తున్న అధికారులు, పూజారులు

19 నుంచి 24 వరకూ కేశవస్వామి కల్యాణోత్సవాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవులో ప్రసిద్ధిగాంచిన శ్రీదేవి, భూదేవి సమేత కేశవ స్వామి కళ్యాణ మహోత్సవాలు ఈనెల 19వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి యర్రా వెంకటేశ్వరరావు తెలిపారు. కళ్యాణోత్సవాలకు శనివారం పందిరి రాట వేశారు. ఆలయ అర్చకులు పెద్దింటి శ్రవణ కుమార్ నేతృత్వంలో ఈ నెల 19వ తేదీన అంకురార్పణ ధ్వజారోహణం, రాత్రి 8 గంటలకు స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించనున్నారు. 20వ తేదీన గ్రామ సేవ, కొటాయి ఉత్సవం, 21న సదస్యం, 22న బాల భోగము, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, 23న చక్రస్నానం, తెప్పోత్సవం, 24న పుష్ప ఉత్సవం, 25న మహా అన్నదానం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయా కార్యక్రమాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

ప్రచారం ముగిసింది - పోరు మిగిలింది

ప్రజాశక్తి - సామర్లకోట

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సుమారు 2 నెలలుగా కొనసాగిన ఎన్నికల ప్రచారాలు శనివారం సాయంత్రంతో ముగిశాయి. ఇక పార్టీల భవిష్యత్తు నిర్ణయించే ఓటరు తన ఓటును ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లో నిక్షిప్తం చేసే ఎన్నికల పోరు మిగిలివుంది. ఇప్పటివరకు హోరెత్తించిన మైకులు, డిజెలు, నేతల స్వరాలు పోలింగ్ ప్రారంభానికి 36 గంటల ముందుగా పార్టీల ఎన్నికల ప్రచారాలు నిలిపి వేయాలని ఎన్నికల కమిషన్ నిభందనలు ఉన్న నేపథ్యంలో పెద్దాపురం నియోజకవర్గంలో దాదాపుగా మధ్యాహ్నం 3 గంటలకే అన్ని పార్టీల అభ్యర్థులు వారి ప్రచారాలను ముగించారు. దీంతో ఇన్ని రోజులు కనిపించిన సందడి, హడావిడి ఒక్కసారిగా మూగబోయాయి. ఇన్నాళ్లూ ఇంటింటికీ తిరిగి అభ్యర్థులు హామీల వర్షం కురిపించారు. అభ్యర్థులకు ఓటర్లు తీర్పు ఇచ్చేందుకు సిద్ధం అవుతుండగా జూన్ 4న అభ్యర్థుల ఫలితాలు వెల్లడి కానున్నాయి. అంతవరకు అభ్యర్థులు, ఓటర్లు ఉత్కంఠతో ఎదురు చూడక తప్పదు.

చెరువును తలపిస్తున్న రోడ్డు

ప్రజాశక్తి - జగ్గంపేట


చెరువులా మారిన రాజుపాలెం- రామవరం ప్రధాన రోడ్డు

మండలంలోని రామవరం నుంచి కిర్లంపూడి మండలం గోనేడ వెళ్ళే రోడ్డు చెరువులను తలపిస్తుంది. శుక్రవారం కురిసిన కొద్ది పాటి వర్షానికే గుంతల్లో నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రెండు మండలాలను కలిపే రోడ్డును నిర్మించేందుకు గత రెండేళ్ల క్రితం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కిర్లంపూడి మండలం రాజుపాలెం నుంచి జగ్గంపేట మండలం రామవరం వరకు రోడ్డు నిర్మించేందుకు పనులు ప్రారంభించారు. కొద్దిపాటి పనులు చేసిన అనంతరం ఆ పనులు ఎక్కడవక్కడ వదిలివేశారు. దీంతో రోడ్డులో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో ఆ రోడ్డుపై వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. 6 నెలలు కితం పనులు ప్రారంభించి అసంపూర్తిగా వదిలి వేయడంతో ఏర్పడిన గుంతల్లో నీరు నిలిచిపోయి వాహనదారులు పలు ప్రమాదాలకు గురౌతున్నారు. ఎన్నికల నేపథ్యంలో తరుచూ అనేక వాహనాలు ఆ రోడ్డులో తిరుగుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని వాహనదారులు కోరుతున్నారు.


ముగింపు ప్రచారంలో టిడిపి శ్రేణులు

వైసిపి, టిడిపి హోరా హోరీగా ప్రచారాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆఖరి రోజైన శనివారం అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి శ్రేణులు హోరా హోరీగా ప్రచారం చేపట్టారు. మండలంలోని పలు గ్రామాల్లో రెండు పార్టీలు విస్తృత ప్రచారం నిర్వహించారు. సుంకర పాలెం పంచాయితీలో వైసిపి నాయకులు తీన్మార్లు, డప్పుల వాయిద్యాలతో ర్యాలీ నిర్వహించారు. ఉప్పంగల పంచాయితీలో టిడిపి నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు.

బాలలకు దేశభక్తి గీతాలపై శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం


దేశభక్తి గీతాల ఆలాపనపై శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు

స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు 5వ రోజు శనివారం ప్రజానాట్యమండలి కళాకారులు బాలలకు దేశభక్తి గీతాలు పాడడంలో శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో కళాకారులు దారపురెడ్డి కృష్ణ, మహపాతిన రాంబాబు బృందం బాలలకు గురజాడ దేశభక్తి గీతంతోపాటు పలు దేశభక్తి గీతాలపై శిక్షణ ఇచ్చారు. అన్నపూర్ణ పద్యాలు పాడటంలో శిక్షణ ఇచ్చారు. యుటిఎఫ్ నాయకులు శివశంకర్ వివిధ అంశాలపై శిక్ష ఇచ్చారు. అలాగే ప్రసాద్ వర్మ ఫన్ గణితంలో, డ్రాయింగ్‌లో శ్యామ్ కుమార్, క్రాఫ్ట్‌లో రేవతి శిక్షణ ఇచ్చారు. దేవత రాజేష్ కుమార్ శిబిరంలో పాల్గొన్న బాలలందరికీ స్నాక్స్ పంపిణీ చేశారు. అనంతరం వేసవి శిబిరం సందర్భంగా బాలలకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుద్దా శ్రీనివాస్, కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్ కుమార్, అమృత, నమ్రత, మంజుల, సత్య, మణికంఠ, ధరణి, ఐశ్వర్య, నాని, నిర్మల పాల్గొన్నారు.

పాదగయను దర్శించుకున్న రామ్‌చరణ్

ప్రజాశక్తి - పిఠాపురం


అభిమానులకు అభివాదం చేస్తున్న రామ్ చరణ్

ప్రముఖ పుణ్యక్షేత్రం పాదగయను శనివారం సినీ హీరో రామ్‌చరణ్ దర్శించుకున్నారు. రాజమహేంద్రవరం ఎయిర్ పోర్ట్ నుంచి రోడ్డు మార్గంలో తల్లి సురేఖ, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌తో కలసి శక్తి పీఠం పురుహూతికా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు వేద ఆశీర్వచనాలు అందించారు. రామ్ చరణ్ రాక తెలుసుకుని పెద్ద సంఖ్యలో అభిమానులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణం మొత్తం జనంతో కిక్కిరిసింది. అనంతరం గొల్లప్రోలు మండలంలోని చేబ్రోలులోని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నివాసానికి చేరుకున్నారు. పవన్ నివాసం వద్దకు భారీగా అభిమానులు చేరుకోవడంతో పవన్, చరణ్, సురేఖ అభిమానులకు అభివాదం చేశారు. కొంత సేపు పవన్‌తో మాట్లాడిన అనంతరం వారు తిరిగి ప్రయాణమయ్యారు వారితో కాకినాడ ఎంపి అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఉన్నారు.

పోలింగ్ ప్రక్రియను విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్ని కల అధికారి హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

పోలింగ్ ప్రక్రియను నిష్పక్షపాతంగా బాధ్యతాయుతంగా నిర్వహించి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా సూచించారు. ఈనెల 13న నిర్వహించనున్న సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కు సన్నద్ధం కావాలని పోలింగ్ సిబ్బందికి పిలుపు నిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల నియామవళి హ్యాండ్ బుక్ చదివి అర్థం చేసుకోవాలన్నారు., నిబంధనలు పాటిస్తూ అనవసరమైన ఆందోళనకు గురికాకుండా పూర్తి అవగాహన, సమయ స్ఫూర్తితో విధులు నిర్వహించాలన్నారు ఎన్నికల ప్రక్రియను ఉన్నతమైన బాధ్యతగా భావించి స్వేచ్ఛ పారదర్శక విధానం, స్నేహపూర్వక వాతావరణంలో ఎన్నికల నిర్వహణను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పూర్తి సన్నద్ధత, నిర్దిష్టమైన అవగాహనతో పోలింగ్ ప్రక్రియ నిర్వహించా లన్నారు. బ్యాలెట్ యూనిట్ వివి ప్యాట్ కంట్రోల్ యూనిట్లను కనెక్ట్ చేయ డంలో సరైన అవగాహన ఉండా లన్నారు. పోలింగ్ సిబ్బంది. పోలింగ్ యంత్రాలు, సామగ్రి, సిబ్బందిని తరలించడానికి ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు ప్రతి పోలింగ్ కేంద్రానికి ఎన్నికల సామగ్రి నూరు శాతం అందేలా ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ రోజున ముఖ్య భూమిక పోషించే వాడు ప్రిసైడింగ్ అధికారి అన్నారు పోలింగ్ ముందు రోజు ఉదయాన్నే డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి హాజరై రిటర్నింగ్, సెక్టార్ అధికారులను కలవాలన్నారు. ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించిన పోలింగ్ కేంద్రం నెంబరు గ్రామం వివరాలు తెలుసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రానికి కేటాయించబడిన ఏపీఓ సిబ్బంది సూక్ష్మ పరిశీలకులు వెబ్ కాస్టింగ్ సిబ్బందిని కలవాలన్నారు. సిబ్బంది తోపాటు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వెళ్లి పోలింగ్ మెటీరియల్ చెక్ లిస్ట్ ప్రకారం స్వీకరించాలన్నారు. పోలింగ్ సామాగ్రి, రికార్డులు సర్టిఫికెట్లు సీరియల్ నెంబర్ ప్రకారం చెక్ లిస్ట్ కి అనుబంధంగా ఉన్నది లేనిది పరిశీలన చేసుకోవాలన్నారు. ఏవైనా డ్యామేజ్ సామగ్రి ఉంటే ఆర్వో దృష్టికి తీసుకొని వెళ్లాలన్నా రు పోలింగ్ సిబ్బంది సెక్యూరిటీ తోపాటు ఎన్నికల వాహనంలో పోలింగ్ కేంద్రానికి పోలీస్ బందో బస్తు నడుమ చేరుకోవాలన్నారు. పోలింగ్ సిబ్బంది అంతా ఆ రాత్రికి పోలింగ్ కేంద్రంలోనే బస చేయాల న్నారు. రాత్రికి పోలింగ్ కంపార్ట్మెంట్ లోక్ సభ, శాసనసభకు ఏర్పాటు చేసుకోవాలని పోలింగ్ అనుకూలమైన కంపార్ట్మెం ట్లు ఏర్పాటు చేసు కోవాలన్నారు పోలింగ్ అధికా రులకు విధులు కేటాయించి సిట్టింగ్ ఏర్పా టు చేసు కోవాలన్నారు. పోటీ లో ఉన్న అభ్యర్థుల జాబితా ఫారం-7ఎ, పోలింగ్ కేంద్రం సీరియల్ నెంబరు ఓటర్ల సంఖ్య తెలిపే పోస్టర్లను పోలింగ్ కేంద్రం ప్రవేశ ద్వారం వద్ద బయట ప్రదర్శించా లన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఉదయాన్నే పోలింగ్‌కు 90 నిమిషాలు ముందుగా పోలింగ్ ఏజెంట్లు, సమక్షంలో సిబ్బంది మాక్ పోలింగ్ నిర్వహించి పిఒ డిక్లరేషన్ చేయాలన్నారు. సాయంత్రం 6 గంటల తరువాత కూడా వరుసలో ఓటర్లు ఉంటే చివరి వ్యక్తికి ఒకటో నెంబర్ టోకెన్ నెంబర్ స్లిప్ ఇచ్చి చివరి నెంబర్ టోకెన్ రాగానే కంట్రోల్ యూనిట్ లో క్లోజ్ బటన్ నొక్కి పోలింగ్ ప్రక్రియను ముగించాలన్నారు.

సార్వత్రిక ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

ఉండ్రాజవరం: సార్వత్రిక ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట రమణ నాయక్ శనివారం తెలిపారు. ఈ నెల 13న సోమవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు ముగుస్తుందని ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ఈ సందర్భంగా ఓటర్లు ఓటు వేసేందుకు చివరివరకు వేచి ఉండకుండా ఖాళీగా ఉండే మధ్యాహ్న సమయంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సాయంత్రం 6 గంటలు దాటినప్పటికీ పోలింగ్ కేంద్రాల్లో క్యూలైన్లలో నిలబడిన వారికి ఓటు వినియో గించుకునే అవకాశం ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్ అనుమతి లేదన్నారు. నియోజకవర్గంలో మొత్తం 205 పోలింగ్ కేంద్రాలు ఉండగా 48 స్టేషన్లను సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించినట్లు ఆర్ఓ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో బయట, లోపల రెండు వెబ్ కెమెరాలు, మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఓటర్లు, సిబ్బంది గమనించుకోవాలన్నారు. ఒకవేళ ఓటర్ స్లిప్పు లేకుండా పోలింగ్ కేంద్రానికి వెళ్లినా అక్కడ సిబ్బంది పేరును లిస్టులో చూసి, ఓటు వేసేందుకు అనుమతిస్తారన్నారు. ప్రతి లొకేషన్ లో ఓటర్లకు సూచనలు, గమనికలు అందించేందుకు ఓటర్ అవేర్నెస్ బూత్, మైక్‌సెట్, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటరును తీసుకెళ్లేందుకు వీల్‌చైర్ ఏర్పాటు చేశారన్నారు. మీడియా సెంటర్లో ఏర్పాటుచేసిన టివి ద్వారా పోలింగ్ పర్సంటేజీప్రతి రెండుగంటలకు ఒకసారి తెలియజేస్తారన్నారు.

అరటి రైతులకు అపార నష్టం

ఇటీవల వీచిన ఈదురుగాలులు, కురిసిన భారీ వర్షానికి దెబ్బతిన్న అరటి తోటలు

ప్రజాశక్తి-కొత్తపేట

ఇటీవల భారీ గాలి వర్షానికి కొత్తపేట మండల వ్యాప్తంగా అరటి తోటలు ఉద్యానవన పంటలు నేల కూలి రైతులకు భారీ నష్టాలు వాటిల్లాయి ఆరుగాలం శ్రమించి అప్పులు చేసి పండించిన అరటి తోటలు పంటలు ఆదాయం చేతికొచ్చే సమయంలో మండువేసవిలో ఆ కాలంగా సంభవించిన గాలి వానకు అరటి తోటలు నేలమట్టమయ్యాయి. అరటికి రాష్ట్రవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉండటంతో ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు ఎగుమతి అవుతున్నాయి పంట చేతికొస్తున్న దశలో అ కాలంలో సంభవించిన ఈదురుగాలులకు ఉద్యానవన పంటలు నేలకూలి రైతులు లబోదిబోమంటున్నారు. తీవ్రంగా నష్టపోయామని అరటి రైతులు వాపోతున్నారు. ప్రస్తుత ఎన్నికల సమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల కోడ్ కారణంగా రైతులకు ఏ విధంగానూ సాయం అందించే స్థితిలో కనబడటం లేదు. కనీసం నష్టాల వివరాలను నమోదుకు ప్రత్యేక బృందాలను సైతం నియమించలేదు. నష్ట నివారణ చర్యలు ప్రభుత్వాల తరపు నుంచి చర్యలు చేపట్టడం లేదు. నష్టాల అంచనాకు బృందాలను నియమించకపోవడం దురదృష్టకరమని రైతులు వాపోతున్నారు వెంటనే తమకు నష్టపరిహారం అందించాలని అందుకు తగు బందాలను నియమించి నష్టాల అంచనాలు రూపొందించాలని ఈ ప్రాంత రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



కొత్తపేట మండలంలో దెబ్బతిన్న అరటి తోటలు

బాల బాలాజీ స్వామి ఆదాయం రూ.2.76 లక్షలు


ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి దేవస్థానం నందు శనివారం లడ్డు ప్రసాదం విక్రయం, దర్శనము టిక్కెట్లు విక్రయం ద్వారా రూ.2,17,867 మరియు నిత్యాన్నదాన ట్రస్ట్‌నకు రూ.58,583 మొత్తం రూ.2,76,450 ఆదాయం వచ్చిందని ఆలయ సహాయ కమిషనర్ గ్రంధి మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. బాలబాలాజీ స్వామి వారిని 3,097 మంది దర్శించుకున్నారని అన్నారు. 2,415 మంది యాత్రికులు అన్నప్రసాదాన్ని స్వీకరించారని అన్నారు.

రహదారి చెంతన పొగతో ఇబ్బందులు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

పలు గ్రామాల్లో ఊడ్చిన చెత్త ను రహదారి చెంతన వేయడం, వేసిన చెత్తకు నిప్పు పెట్టడంతో వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారి పై వెళ్లే ప్రయాణికులు, వాహనదారులకు ఈ పొగ కళ్లకు వ్యాపించడంతో ప్రమాదాలకు కారణమవుతోంది. ప్రతినిత్యం రహదారిపై వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఆ ప్రాంతంలో పొగతో ఇబ్బందులు పడుతున్నారు. వల్లూరు, టేకి, అంగర, పడమర కండ్రిక, తదితర గ్రామాల్లో డంపింగ్ యార్డ్‌లు కొరతతో చెత్తను రహదారి పక్కనే వేస్తున్నారు. రోడ్డుపై ప్రయాణికులు రాకపోకలు సాగించాలంటే ఇక్కట్లు పడుతున్నారు. కాలిన బూడిద ఎగిరి కళ్ళల్లో పడుతుందని ప్రజలు వాపోతున్నారు. వెదురుమూడి వల్లూరు మురుగు కాలువ ప్రధాన రహదారి ప్రక్కన వేసిన ప్లాస్టిక్ వ్యర్థాలతో కూడిన చెత్తకు నిప్పు పెట్ట డంతో ఈ పొగ రహదారిని కమ్మి దారి కనిపించక, పొగ వలన కళ్ళకు మంటలు వ్యాపించడంతో వాహన దారులు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి ప్రక్కనే రైతులు పశువులకు గడ్డివాములు ఏర్పాటు చేసుకున్నారు. అయితే గాలి వీచే సమయంలో నిప్పు రవ్వ గడ్డివాములపై పడితే, అగ్నికి ఆహుతి అయ్యే ప్రమాదం ఉందని ప్రయాణికులు ఆందోళన చెందారు. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.



చెత్తకు నిప్పుపెట్టడంతో రోడ్డుపై వ్యాపించిన పొగ

ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహనా సదస్సు

భారీ హోర్డింగ్ ఏర్పాటుచేసిన కిట్స్ కళాశాల

ప్రజాశక్తి-రామచంద్రపురం

సార్వత్రిక ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని పట్టణంలో గల రాజరత్న కిట్స్ కళాశాల యాజమాన్యం హెల్త్ కేర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై శనివారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ప్రతి ఓటు విలువైన దేనిని ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఓటు వేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అదే విధంగా రామచంద్రపురం కాకినాడ మెయిన్ రోడ్ లో పెద్ద హోర్డింగ్ ఏర్పాటు చేశారు. దానిపై ప్రతి ఓటు విలువైనదని, కచ్చితంగా ఓటు వేయండి అనే నినాదంతో ఏర్పాటు చేశారు. నిత్యం వేలాది మంది ప్రయాణం చేసే ఈ మెయిన్ రోడ్ పై ఉన్న హోర్డింగ్ ప్రయాణికులను ఆలోజింపచేస్తుంది. దీనిపై పలువురు కళాశాల కరస్పాండెంట్ ఎం.పవన్ కుమార్‌ను, ఉపాధ్యాయ బందాన్ని అభినందిస్తున్నారు. ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ ఏర్పాటుచేసిన హోర్డింగ్‌లపై పలువురు యాజమాన్యానికి అభినందనలు తెలియజేస్తున్నారు.



కాకినాడ -రామచంద్రపురం మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన హోర్డింగ్

కిక్కిరిసిన వాడపల్లి వెంకన్న ఆలయం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం శనివారం యాత్రికులతో కిక్కిరిసింది. శుక్రవారం సాయంత్రానికి కాలినడకన వచ్చే యాత్రికులతో ఆలయ ప్రాంగణం అంతా నిండిపోయింది. వేకువ జామున స్వామివారికి సుప్రభాత సేవ నీరాజనం తొలిహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించి యాత్రికులకు దర్శనాలు ప్రారంభించారు. . సుమారు 70 వేలు పైబడి యాత్రికులు స్వామి దర్శించుకున్నారు. వచ్చిన యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ డిసి భూపతి రాజు కిషోర్ కుమార్ అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్వామివారికి వివిధ సేవలు లడ్డు విక్రయం ప్రత్యేక దర్శనం, అన్నదానానికి విరాళాలు తదితర ద్వారా రూ.35 లక్షల ఆదాయం సమకూరింది.



మస్తరు తీసుకుంటున్న ఫీల్డ్ అసిస్టెంట్

ఉపాధి హామీ పని దినాలు పెంచాలి

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

గ్రామీణ ఉపాధి హామీ పని దినాలను పెంచి, పే స్లిప్పులు ఇవ్వాలని దమ్మెన్ను ఉపాధి హామీ కూలీలు దంపనబోయిన ధనలక్ష్మి, పి.ఆనందరావు, కె.సూరి పండు తదితరులు కోరుతున్నారు. దమ్మెన్నులో శనివారం కాలువ పూడిక తీత పనులు నిర్వహిస్తున్న వారు మాట్లాడుతూ పనులు ఆలస్యంగా ప్రారంభమయ్యాయన్నారు. మూడు రోజులుగా వర్షం పడటంతో తవ్వకాలు కష్టంగా ఉన్నాయంటున్నారు. వారం కూలి డబ్బులు బ్యాంకులో పడటం ఆర్థికంగా సహాయపడుతుందని, పే స్లిప్పులు పంపిణి ఆపివేయడంతో జీతం ఎంత వచ్చేది తెలియడం లేదన్నారు. సర్పంచ్ గురజర్ల వీర వెంకట సత్యనారాయణ కూలీల సమస్యల గురించి ఫీల్డ్ అసిస్టెంట్ కొల్లి కిషోర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మస్తర్ తీసుకున్న అనంతరం, వారికి ఒఆర్ఎస్ ద్రావణం పంపిణీ చేశారు.



ఆత్రేయపురం లో కవాతు నిర్వహిస్తున్న ఎస్ఐ, సిబ్బంది

సార్వత్రిక ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

సార్వత్రిక ఎన్నికల పురస్కరించుకుని 13న సోమవారం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ శనివారం తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు ఓటు వేసేలా వారికి చైతన్యం కల్పించినట్లు పేర్కొన్నారు. డిఎస్‌పి పర్యవేక్షణలో ఇద్దరు సిఐలు, నలుగురు ఎస్ఐలు, 80 మంది సిబ్బంది, 20 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆత్రేయపురం మరియు ర్యాలీ గ్రామ వీధుల్లో పోలీసు సిబ్బందితో కవాతు నిర్వహించారు

ఓటు హక్కును వినియోగించుకోవాలి

నగరం ఎస్ఐ సురేష్

ప్రజాశక్తి -మామిడికుదురు

సార్వత్రిక ఎన్నికల్లో ఈ నెల 13న సోమవారం ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని నగరం ఎస్ఐ పివిఎస్ఎస్ఎన్.సురేష్ తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలు వివాదాలు, గొడవలకు దూరంగా ఉండాలన్నారు. సజావుగా జరిగేందుకు మండల ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున యువత అనవసరంగా పోలీస్ కేసుల్లో ఇరుక్కోవద్దని సూచించారు. నిబంధనలు అతిక్రమించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

ప్రచారం జోరు.. జనం బేజారు..



దుకాణాలు తొలగించడంతో చిరు వ్యాపారుల ఇక్కట్లు

సిఎం సభతో దుకాణాల తొలగింపు చిరు వ్యాపారుల అవస్థలు

ప్రజాశక్తి-పిఠాపురం

ముఖ్యమంత్రి జగన్ సిద్ధం సభ నేపథ్యంలో సభా స్థలానికి సుమారు వంద మీటర్ల దూరంలో ఉన్న చిన్నమాంబ పార్కు చుట్టూ, ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ కళాశాల బయట ఉన్న చిరు వ్యాపారుల దుకాణాలను శనివారం మున్సిపల్ అధికారులు తొలగించారు. ఉప్పాడ బస్ స్టాండ్ సెంటర్‌లో సిఎం సభ ఉందని దుకాణాలు తెరవద్దు అని కనీసం తమకు సమాచారం కూడా ఇవ్వకుండా అధికారులు తమ దుకాణాలు తొలగించారని వ్యాపారులు లబోదిబోమంటున్నారు. తాము ఆశీలు చెల్లిస్తూ టిఫిన్, టీస్టాల్, బజ్జీ బండి, నూడుల్స్ బండి, చెప్పులు కుట్టుకుంటూ, పువ్వులు అమ్ముతూ వచ్చే చాలి చాలని సంపాదనతో కడుపు నింపుకుంటున్నామని, అధికారులు చేసిన పనితో తమ జీవనాధారాన్ని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నామని ఎన్నో సభలు సమావేశాలు జరిగాయని ఎప్పుడు అధికారులు ఎవరు తమ దుకాణాలు తొలగించలేదన్నారు. అధికారులు కనీసం ముందుగా సమాచారం ఇచ్చి ఉంటే ఉదయం టిఫిన్లు, టీలు పెట్టేందుకు సామగ్రి సిద్ధం చేసుకోకుండా దుకాణాలు మూసి వేసే ఉండేవారిమన్నారు. అధికారులు చర్యలతో నష్టపోయామని వ్యాపారులు కన్నీరు పెట్టుకున్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రచార జోరు గడిచిన వారంలో పతాక స్థాయికి చేరుకోవటతో మైకుల మోతతో వీధులు మార్మోగాయి. దీంతో సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు తప్పలేదు. ఎన్నికల నియమావళి నేపథ్యంలో ప్రచారానికి ఎట్టకేలకు వారాంతంలో తెర పడటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అధికార, విపక్ష పార్టీల కొన్ని రోజులుగా ప్రచారం హోరెత్తిన విషయం విదితమే. గడిచిన వారంలో ఒక వైపు వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, మరోవైపు జనసేన అధినేత జనసేనాని పవన్ కళ్యాణ్ పోటా పోటీగా జిల్లాలో సభలను నిర్వహించి తమ ప్రచారానికి ముగింపు పలికారు. గతలో ఎన్నడూ లేని విధంగా స్టార్ కాంపెయిన్లు సందడి చేశారు. వీరిలో అత్యధిక మందికి రాష్ట్రంలో ఓట్లు లేవనే విమర్శలు విన్పించాయి. రాజకీయ పార్టీలు సభలు నిర్వహించడంలో సాధించిన విజయం పోలింగ్ వరకూ సాధ్యమేనా అనే మీమాంశ అధినేతలతో పాటు అభ్యర్థుల్లోనూ వెంటాడుతోంది. ప్రజాతీర్పు తెలియాలంటే మరి కొన్ని రోజులు ఆగాల్సిందే.

మొక్కుబడిగా ప్రధాని మోడీ సభ

కూటమి అభ్యర్థులను గెలిపించాలని నిర్వహించిన ప్రధాని నరేంద్ర మోడీ సభ మొక్కుబడిగా సాగింది. ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో రెండో సభకు ప్రధాని మోడీ హాజరయ్యారు. ఈ నేపథ్యంలో పోలవరం, ప్రత్యేక హోదా, విభజన హామీలు, ఉత్తరాంధ్ర ప్రజల అభీష్టానికి ఏవైనా వరాలు ప్రకటిస్తారనే ఆశలపై పూర్తిగా నీళ్ళ చల్లి వెళ్లారు. జనసేన అధినేతతో పవన్ కళ్యాణ్, టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్ తమ ప్రసంగంలో మోడీకి భుజకీర్తులు పాడేందుకే పరిమితమయ్యారు. జిల్లాలో ప్రజల ఆకాంక్షలను వెల్లడించలేదనే విమర్శలు



విన్పించాయి. ఎన్నికల నేపథ్యంలో కనీస హామీలు లేకపోవటం విస్మయానికి గురి చేసంది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేరు చెప్పకుండా ప్రభత్వంపై విమర్శలు చేసి సభను మమ అనిపించారు. మోడీ రాక కూటమికి ఏ మేరకు ఫలితాన్ని ఇస్తుందో వేచి చూడాల్సిఉంది.

ఓట్లకు నోట్ల ఎర

ప్రచార పర్వం ముగింపు దశకు చేరుకోవటంతో అభ్యర్థులు ప్రలోభాల పర్వానికి తెర లేపారు. ఓటుకు నోటు ఎర వేశారు. జిల్లా కేంద్రమైన రాజమండ్రి సిటీ, రూరల్ నియోజకవర్గాల్లో నగదు పంపిణీ గడిచిన వారం రోజుల్లో పతాకస్థాయికి చేరింది. వైసిపి, టిడిపి కూటమి పార్టీల అభ్యర్థుల తరపున కొందరు ప్రైవేటు వ్యక్తులు ఓటుకు రూ.2500 చొప్పున పంపిణీ చేశారు. నిడదవోలు, గోపాలపురం, కొవ్వూరు, అనపర్తి, రాజానగరంలోనూ నోట్ల పంపిణీ కార్యక్రమానికి అభ్యర్థులు తెర లేపారు. ప్రతి పట్టణంలో నికరంగా 30 నుంచి 50 వేల ఓట్లు కొనుగోలే లక్ష్యంగా అభ్యర్థులు పోటీ పడ్డారు.

ఎన్నికల ఉపాధికి బ్రేక్

ఎన్నికల ప్రచారం నేపథ్యంలో కొన్ని రోజులుగా సాధారణ ప్రజలకు దొరికిన ఉపాధికి ఈ వారాంతంలో బ్రేక్ పడింది. అభ్యర్థులు తమ ప్రచారం కోసం పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రజలను సమీకరించారు. రోజు కూలి చెల్లించి తమ వెంట తిప్పుకున్నారు. పూల వ్యాపారులతో మొదలై, టెంట్లు, టీ, టిఫిన్ సెంటర్లకు సైతం తాజా ఎన్నికల నేపథ్యంలో కొంత ఆదాయం లభించింది. అయితే ప్రచార పర్వానికి తెరపడటంతో ప్రచారాలలో పాల్గొన్న వారంతా తిరుగు ప్రయాణమయ్యారు.

పిఠాపురంలో ప్రలోభాల పర్వం

ప్రజాశక్తి-పిఠాపురం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారంతో ప్రచార పర్వనికి తెర పడింది. ప్రచారం చివరి రోజు పట్టణంలో ముఖ్యమంత్రి జగన్ సిద్ధం సభను నిర్వహించారు. ఆఖరి రెండు రోజులు నియోజకవర్గంలో ప్రచారం ఒక స్థాయిలో జరిగింది. శుక్రవారం పవన్ వారాహి వాహనంపై సభ నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్ సిద్ధం ఆఖరి ఎన్నికల ప్రచార సభను నిర్వహించారు. ప్రచారం ముగిసిన ప్రలోభాల పర్వం జోరుగా సాగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నేటి నుంచి 13వ తేదీ (సోమవారం) పోలింగ్ వరకు ఈ ప్రలోభాల పర్వం జోరందుకునే అవకాశం ఉంది.

నియోజకవర్గంలో తమకు బలమున్న ప్రాంతాలు, బలం లేని ప్రాంతాలపై వ్యూహరచనలు సిద్ధం చేసుకుంటున్నారు. ఒకవైపు ఓటరును ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు చేస్తూనే మరోవైపు ప్రత్యర్థులపైన ఫోకస్ పెట్టారు. నియోజకవర్గంలో తమకు ఎక్కడ ఓటు బ్యాంకు బలహీనంగా ఉందో అటువంటి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రలోభాల పర్వనికి శ్రీకారం చూడుతున్నారు. ఇప్పటికే పిఠాపురం, యు.కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాల్లో వైసిపి, జనసేన పార్టీలు ఓటర్లకు డబ్బు పంపిణీని షురూ చేశారు. కొన్ని గ్రామాలతో పాటు పట్టణంలోని పలు వార్డుల్లో జనసేన నుంచి ఓటుకు రూ1500, వైసిపి నుంచి రూ.3000 ఓటర్లకు పంపిణీ చేస్తున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికలలో భారీగానే డబ్బు పంపిణీ జరుగుతుందని ఈసారి ఎన్నికలు అధికార ప్రతిపక్ష పార్టీలకు ప్రతిష్టాత్మకం కావడంతో ఆయా పార్టీలు పోటాపోటీగానే తమ ప్రలోభాలను కొనసాగిస్తున్నాయి. అటు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటర్లకు డబ్బుతో గాలం వేస్తున్నారని హాట్ టాక్ నడుస్తోంది. ప్రాంతాన్ని బట్టి వ్యక్తులను బట్టి ఓటుకు రేటు నిర్ణయించి ఓట్లు అన్ని గంప గుత్తగా తమకే పడేటట్లు చేసుకుందుకు అభ్యర్థులు నానాతంటాలు పడుతున్నారు. గ్రామాల్లో ప్రభావితం చేసే నేతలను తమ వైపు తిప్పుకునేందుకు వారి వివిధ రూపాల్లో ఆశలు చూపిస్తున్నారు. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో నగదు పంచినట్టు సమాచారం.



వాకర్స్‌తో మాట్లాడుతున్న పంతం నానాజీ

అందరూ ఓటేసి మార్పునకు నాంది పలకాలి

ప్రజాశక్తి -కరప

ఈ నెల 13న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని రాష్ట్రంలో మార్పునకు నాంది పలకాలని జనసేన పార్టీ కాకినాడ రూరల్ అభ్యర్థి పంతం నానాజీ అన్నారు. శనివారం గంగరాజు నగంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఓటు వేయకపోతే ప్రభుత్వాన్ని, ప్రజా ఓటుతోనే ఐదేళ్ల వైసిపి అరాచక పాలనకు ముగింపు పలకాలని, కూటమి ప్రభుత్వాన్ని కోరుకునే వారంతా గాజు గ్లాసుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఐదేళ్లలో జగన్ పాలన అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని, ఓటుతోనే జగన్ ఓడించాలన్నారు.